ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 21, మార్చి 2025 16 పేజీలు






## ఉగాది నుండి రేషన్ కార్డులకు సన్న బియ్యం సరఫరా

4 సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు

రాజీవ్ యువ వికాసం కింద అసెంబ్లీకి 5 వేల మందికి ఉపాధి

నియోజకవర్గ పర్యటనలో రెవెన్యూ మంత్రి పొంగులేటి

సత్తుపల్లి, మార్చి 20, ప్రభాతవార్త

# నేటి నుంచి.. పది పరీక్షలు

## పరీక్షకు హాజరు కానున్న 16,788 మంది విద్యార్థులు




- 5నిమిషాలు ఆలస్యమైన అనుమతి
- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- జిల్లా వ్యాప్తంగా 97పరీక్ష కేంద్రాలు
- ఉదయం 9.30నుంచి 12.30వరకు పరీక్షలు
- గంట ముందు నుంచే పరీక్ష హాల్‌లోకి అనుమతి
- పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు
- ప్రభాతవార్తతో డిఈవో సోమశేఖరశర్మ

ఖమ్మం ప్రభాతవార్త: పదవ తరగతి పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. జిల్లాలో ఎక్కడ ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఈ దపా జిల్లా విద్యాశాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. విద్యార్దులకు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టి విద్యార్దులకు అవసరమైన పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పదవతరగతి పరీక్షల నిర్వహణ తీరు తెన్నులపై డిఈవో ఇ.సోమశేఖరశర్మ ప్రభాతవార్త ప్రతినిధికి ఇంటర్యూ ఇచ్చారు.

2వ పేజీలో...





డిఈవో ఇ.సోమశేఖరశర్మ

# నెత్తురోడిన.. దండకారణ్యం

## రెండు చోట్ల భారీ ఎన్ కౌంటర్



- 30 మంది మావోయిస్టుల మృతి
- పట్టుబడ్డ నగదు, భారీగా ఆయుధాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన బస్తర్ రేంజి ఐజి పి.సుందర్ రాజ్

చర్ల : మార్చి 20,( ప్రభాతవార్త )
ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టు కంచుకోటలకు బీటలు బారుతున్నాయి.నక్సల్స్ లేని భారత్ ను చూస్తాం...2026 కల్లా మావోయిస్టులను ఏరివేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పలుమార్లు ప్రకటించిన విషయం తెలిసిందే.గత ఏడాదిన్నర కాలంగా జరుగుతున్న ఎన్ కౌంటర్లు లొంగుబాట్లను చూస్తుంటే ఆదిశగా అడుగులు పడుతున్నాయని

2వ పేజీలో...



2వ పేజీలో...

# అది ఎకో సెన్సిటివ్ జోన్?

## ఇక్కడ ఇసుక తవ్వకాలు నిషేధం

- ఇప్పటికే శాంచురీ ఉదంటున్న అటవీశాఖ
- ర్యాంపుని డీఎల్ఎస్‌సి గుర్తించాలన్న హైకోర్టు
- ధృవీకరించిన సుప్రీంకోర్టు
- ఉన్నతాధికార్ల మౌఖిక ఆదేశాలకు విలువ ఉంటుందా
- అళ్ళపల్లి శ్యాండ్ వ్యవహారంలో కొత్త వివాదాలు
- ప్రభుత్వ శాఖల మధ్య చిచ్చు రేగిందా

అళ్ళపల్లి-ప్రభాతవార్త
అళ్ళపల్లి టు ఇల్లందు ఇసుక రవాణా వ్యవహారం కొత్త వివాదాలకు తెరలేపింది. జిల్లా కలెక్టర్ మౌఖిక ఆదేశాలంటూ తహశీల్దార్-ఎంపిడిఓ ల ద్వయం కూపన్లు రాసిపారేసి ట్రాక్టర్లను రంగంలోకి దింపిన విషయం తెలిసిందే. అక్కడెక్కడో సిమెంట్ రహదారుల నిర్మాణానికి ఇక్కడి ఇసుకని తోడేసుకోడానికి ప్రణాళిక అమలైపోతున్న తరుణంలో వీళ్లకి అనేక సాంకేతిక అవరోధాలు కాళ్ళకు అడ్డంపడ్డాయి. "జిల్లా కలెక్టర్ మౌఖిక ఆదేశాలంటూ" ఈ ఇద్దరు మండలస్థాయి అధికారులు పచ్చజెండాలు ఊపేశారు. ఐతే ఇందులో ఎవరి వ్యక్తిగత అవసరాలో లేవు. అందరూ పనిచేసేది ప్రజలకోసమే. ఇసుక రవాణా కూడా అందుకే.

# నేటి నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలో 97 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని ఈ పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు 16,417మంది, ప్రైవేట్ విద్యార్థులు (సప్లిమెం టరీ విద్యార్థులు) 371 మంది కలుపుకొని మొత్తం 16788 మంది విద్యార్థులు హాజరవు తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి వెల్లడించారు. ఈ సారి జరిగే పదవతరగతి పరీక్షలకు ఎటు వంటి ఆటంకాలు ఆవాంతరాలకు చోటు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. నేటి ఉదయం 9.30 నుంచి మధ్యా హ్నాం 12.30వరకు పరీక్షలు కొనసాగుతాయని 5నిమిషాలు ఆలస్యమైన కూడా పరీక్ష హాల్‌లోకి అనుమతి ఉంటుందని ఆయన తెలిపారు.

**– పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు –**

పదవ తరగతి పరీక్షలు నేటి నుంచి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమల్లోకి తీసుకువచ్చారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసివేయనున్నారు. ఎటువంటి ఆవాంఛనీయ ఘటనలకు తావులేకుండా మాస్‌కాఫీంగ్ వంటివి చోటు చేసుకుండా ఉండేందుకు పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

**– 24పేజీల బుక్‌లేట్ అందజేత –**

పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు క్వశ్చన్‌పేపర్‌తో పాటు 24పేజిల బుక్‌లెట్‌ను విద్యార్థులకు అందించనున్నారు. ఈ బుక్‌లెట్‌పై విద్యార్థులు తమ హాల్‌టిక్కెట్ నెంబర్ వ్రాయిల్సి ఉంటుంది. ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలకు కేవలం 24పేజీల బుక్‌లెట్‌లో మాత్రమే తమ జవాబులు వ్రాయాల్సి ఉంటుంది. మరో అదనంగా బుక్‌లెట్ ఇవ్వడం జరగదు. వ్రాయాల్సిన ప్రశ్నలకు జవాబులు అన్ని కూడా ఒక్క బుక్‌లెట్‌లోనే వ్రాయాల్సి ఉంటుంది. ఆయా సెంటర్లకు ఎంత మంది విద్యార్థులను ఎంపిక చేశారో అన్ని క్వశ్చన్ పేపర్లు మాత్రమే క్యూఆర్‌కోడ్ కల్గిన బండిల్‌ను ఆయా పరీక్ష సెంటర్లకు పోలీస్ స్టేషన్ నుంచి నేరుగా పరీక్ష సెంటర్లకు చేరుకుంటాయి. ఎక్కడైనా పేపర్ లీకైనట్లు గుర్తించడానికి క్యూఆర్‌కోడ్‌ను స్కానింగ్ చేస్తే ఆ పరీక్ష సెంటర్ ఎక్కడ నుంచి లీకైందో తెలిసిపోతుంది. అందుకే ప్రతి క్వశ్చన్‌పేపర్‌పై క్యూఆర్‌కోడ్‌ను అనుసంధానం చేశారు.

**1651 మంది ఇన్విజిలేటర్లు**

పరీక్షలు జరిగే హాల్‌లో పర్యవేక్షణ చేసేందుకు 1651 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. 53పరీక్ష జోన్‌లుగా, ప్లయింగ్ స్కాడ్ 6 బృందాలు, 6 రూట్లలో క్వశ్చన్‌పేపర్ డిస్టిబ్యూషన్ సెంటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు 97 మంది, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు 98 మంది, కస్టోడియన్ సెంటర్లు 20 ఎంపిక చేశారు. ఈ పరీక్షల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ పోలీస్ కమీషనర్ పర్యవేక్షణలో జరగనున్నాయి.

**– విద్యార్థులు తస్మాత్ జాగ్రత్త –**

పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలను చూసుకోవాల్సిన ఆవశ్యకత అతి ముఖ్యమైంది. ఖమ్మం నగరంలో ట్రాఫిక్ అత్యధికంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. ట్రాఫిక్ సమస్య నుంచి పరీక్ష కేంద్రాలకు చేరుకునే క్రమంలో ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. గంటన్నర ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా తమ ఇంటి వద్ద నుంచి ప్రయాణం పరీక్ష సెంటర్లకు చేరడానికి ఎంత సమయం పడుతుందో అంచనా వేసుకొని సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులు ఎంచుకున్న వాహనాలు అందుబాటులో ఉన్నాయా లేవా సరిచూసుకోవాల్సిన అవసరం ఉంది. ద్విచక్రవాహనదారులపై లిఫ్ట్ అడిగి పరీక్షకు వెళ్లాలనే ఆలోచన మంచిది కాదు. తెలిసిన వ్యక్తులు డ్రాప్ట్ చేస్తారు అని వారిపై ఆధారపడకుండా ప్రత్యామ్నయ మార్గాలు ఏర్పాటు చేసుకోవాలి. సకాలంలో ఆయా వాహనాలు పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా స్వయంగా విద్యార్థుల తల్లిదండ్రులు లేదా వారి కుటుంబ సభ్యులు బాధ్యతగా విద్యార్థుల వెంట ఉండటం మంచిది. ప్రయాణంలో హాల్‌టిక్కెట్లు పెన్నులు, ఇతర సామాగ్రి చేజారిపోకుండా భద్రంగా జాగ్రత్త పెట్టుకోవాల్సిన అతిముఖ్యమైన అంశం ప్రత్యామ్నయంగా జిరాక్స్ కాఫీని ఒక సెట్‌ను ఇంటి వద్ద భద్రపర్చుకోవడం ఉత్తమం. పరీక్ష హాల్‌లోకి వెళ్లాక తోటి విద్యార్థులు మాస్‌కాఫీంగ్ కొట్టేందుకు చిట్టీలు తీసుకువచ్చి పక్క విద్యార్థి బెంచ్ క్రింద వేసే ప్రమాదం ఉంటుంది. అటువంటివి ఉంటే వెంటనే సంబంధిత ఇన్విజిలేటర్‌కు చెప్పడం వల్ల ప్రమాదం నుంచి బయటపడవచ్చు.

**– కట్టుదిట్టంగా పదవతరగతి పరీక్షలు –**

ఈసారి జరిగే టెన్త్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించనున్నారు. జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు సమయం పూర్తి అయ్యే వరకు ప్రతి విద్యార్థి కూడా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పరీక్ష వ్రాసే విద్యార్థులకు వార్త దినపత్రిక ఆల్‌దబెస్ట్ చెబుతుంది.

# అది ఎకో సెన్సిటివ్ జోన్ ?

(మొదటి పేజీ తరువాయి..)

కలెక్టర్ స్థాయి లో విస్తృతాధికారాలుంటాయి., వాటికి అందరూ విధేయులై ఉండాల్సిందే. కాకపోతే ప్రజాహితమెంత ప్రధానమో మనం రాసుకున్న అటవీచట్టాల అమలు కూడా అంతే ముఖ్యం. ఎక్కడైతే ఇసుకని తవ్వుతున్నారో ఆ ప్రదేశం రెవెన్యూది అంటూనే యాదాలాపమో., కావాలని మెలికేశారో తెలియదుగానీ., ఇసుకని సేకరిస్తున్న ఏరియా " ఎకో సెన్సిటివ్ జోన్" అనే లోగుట్టుని చటుక్కున బయటపెట్టేశారు. ప్రభాతవార్తతో ఆయన ఫోన్‌సంభాషణ ఇది. ఉన్నదంతా అసలిక్కడే.

**ఎకో సెన్సిటివ్ జోన్ అంటే ఏమిటి**

కొన్ని సందర్భాల్లో కొన్ని అటవీప్రాంతాలను వన్యమృగ సంరక్షణా కేంద్రాలుగా (వైల్డ్‌లైఫ్ శ్యాంచురీస్) ప్రకటిస్తారు. ఆ పరిధికి అనుకుని (రేడియస్) కిలోమీటర్ దూరపు వ్యాపార్థంలోని ప్రదేశాన్ని ఎకోసెన్సిటివ్ జోన్‌గా డిక్లేర్ చేస్తారు. గతంలో ఈ పరిధి 10కిలోమీటర్లు ఉండేది. దాన్ని కుదించారు. ఈ బఫర్‌జోన్‌లో ఏవిధమైన తవ్వకాలు లేదా చెట్ల తొలగింపులు ఇలా ఏ కార్యకలాపాలూ చేయకూడదు. ముఖ్యంగా ఇసుక సేకరణ నిషేధం. ఇలాంటి పరిస్థితుల్లో ఆళ్ళపల్లి తహశీల్దార్ ఎకోసెన్సిటివ్ జోన్ లోకి ఎంటరైతే వ్యవహారం ఎంత దూరం వెళుతుందో వారికి అర్థం కావట్లేదు. సెక్షన్–3 ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ప్రొటక్షన్ ఏక్ట్ 1986, స్టాండింగ్ కమిటీ ఫర్ నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్ అండర్ సెక్షన్ : 5(బి) 5(సి)–2 ద్వారా ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలుంటాయి. ఇది ప్రొహిబిటెడ్ ఏరియాగా నోటిఫై చేయబడుతుంది. ఐతే ఆ అటవీఅధికారి చెబుతున్నదాంట్లో కాస్త అయోమయం కనపడుతున్నది. శాంచురీ నోటిఫై అయిందంటున్నారు.,కానీ ఇంకా సెన్సిటివ్ జోన్ ప్రకటింపబడలేదంటున్నారు. సరే ఏది ఏమైనా ఇది నిషేధిత ప్రాంతమే కదా. రెవెన్యూ పరిధిలోకే వస్తుందనే మాట ఎలా చెబుతారు. అసలదెలా ఆమోదయోగ్యం అనే సందిగ్ధం ఏర్పడుతున్నది. ఇక్కడ మరో ప్రధాన అంశాన్ని ప్రస్తావించాలి. శివసాయి శ్యాండ్ క్వారీ లేబర్ కాంట్రాక్ట్ వర్సెస్ స్టేటాఫ్ తెలంగాణా కేసులో (రిట్ పిటిషన్ నెంబర్లు : 1) 18709, 2) 22313/ సంవత్సరం 2022) జస్టిస్ మాధవీ దేవి బెంచ్ ఇచ్చిన తీర్పు ప్రకారం శ్యాంచురీస్ బఫర్‌జోన్స్‌లోని ఎకో సెన్సిటివ్ ప్రాంతాలు లేదా అందుకు సమీపంలోని ఏదేని భూభాగంలో ఇసుక తవ్వకాలు అనివార్యమైనప్పుడు విధిగా "డిఎల్ఎస్‌సి" మాత్రమే ఈ రీచ్‌లను అధికారికంగా గుర్తించి తవ్వకాలకు అనుమతు లివ్వాలని చాలా స్పష్టంగా పేర్కొనబడింది. అస్పష్టమైనప్పటికీ అటవీఅధికారి చెప్పిందాన్ని ప్రకారం ఏదైతే ఇప్పుడు ఇల్లందుకి ఇసుక పట్టుకుపోతున్నారో ఆ తవ్వకాల ప్రాంతం "ఎకో సెన్సిటివ్ జోన్" అని అర్థం అవుతున్నది. ఇలాంటి ప్రదేశాల్లో ఇసుక సేకరణ జరగాలంటే జస్టిస్ మాధవీదేవి తీర్పు ప్రకారం "డిఎల్ఎస్‌సి" కే అధికారి ఉన్నది.

ఈ తహశీల్ద్దార్ ఈ ఎంపిడిఓలు అన్నట్లుగా "జిల్లా కలెక్టర్ మౌఖిక అదేశాలు" అనే పదాన్ని వాడేసి వదిలేస్తే సరిపోతుందా అనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్న. సుప్రీంకోర్టు 03.06.2022 నాటి కేసులో ఐఎ నెంబర్: 1000/2023 ద్వారా ఈ ఎకోసెన్సిటివ్ జోన్స్‌లో మైనింగ్ గురించి ప్రధానంగా ఇసుక తవ్వకాల గురించి అనేక డైరెక్షన్లు ఇచ్చారు. టిఎన్ గోదావర్మన్ వర్సెస్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కేసులో ఇచ్చిన మార్గదర్శకాల్లోని 3వ పాయింట్‌లో ఈ విషయం ఉన్నది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇక్కడ ఇసుక తవ్వకాలు చేయరాదని తేల్చి చెప్పారు. మరి ఈ పరిస్థితుల్లో ఇల్లందు ఎంపిడిఓ ఆళ్ళపల్లి తహశీల్దార్ల ప్రత్యేక రాజ్యం ఎలా చెల్లుబడి అవుతుంది. కానే కాదు. ఇందులో ఓ కొసమెరుపేమంటే వీళ్ళ ఏకపక్ష తవ్వకాలపై ఓ కీలక శాఖ గుర్రుగా ఉంది. ఎలాగైనా ఈ ప్రక్రియని అడ్డుకోవాలని తహతహలాడుతున్నట్లు కనిపిస్తున్నది. చూద్దాం ఏం జరుగుతుందో.

# నెత్తురోడిన దండకారణ్యం..

(మొదటి పేజీ తరువాయి..)

తేటతెల్లం అవుతుంది.ఒక వైపు మావోల ఏరివేత మరో వైపు గ్రామాల అభివృద్ధి రవాణా సౌఖర్యం వంటికి చకచకా జరుగుతున్నాయి.ఇప్పటికే నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో బేస్ క్యాంపులను ఏర్పాటు చేసి వాటి నుండి అటవి ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో వరస ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి..దండకారణ్యంలో మారోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది.ఒకేరోజు వేర్వేరు చోట్ల జరిగిన భారీ ఎన్ కౌంటర్లలో 30 మంది మావోయిస్టులు మృతిచెందారు.మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో భద్రతా బలగాలకు చెందిన డిఆర్జీ జవాను రాజు ఓయమ్మీ మృతిచెందాడు.భారీగా నగదును మందుగుండి సామాగ్రి ఇతర వస్తువులను స్వాదీనం చేసుకున్నారు.ఈ ఎన్ కౌంటర్ కు సంభందించిన బస్తర్ రేంజి ఐజి సుందర్ రాజ్ వివరాలు వెల్లడించారు. బీజాపూర్ దంతెవాడ జిల్లా సరిహద్దు గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అండ్రి అటవి ప్రాంతంలో గురువారం మావోయిస్టులకు భద్రతా బలగాలకు మద్య ఎదురుకాల్పులు జరిగాయి.ఎదురుకాల్పుల్లో 26 మంది మావోయిస్టులు మృతిచెందారు.మృతుల్లో అగ్రనాయకులు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. భారీ నగదు స్వాధీనం చేసుకున్నామని ఏకే 47 రైఫిల్ ఇన్సాస్ ఎస్ఎల్ ఆర్ తోపాటు సెమీ ఆటోమిటిక్ వెపన్స్ మందుగుండి సామాగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.కాంకేర్ నారాయణ్ పూర్ జిల్లాల సరిహద్దులో జరిగిన మారో ఎన్ కౌంటర్ నలుగురు మావోయిస్టులు మృతిచెందారని సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని తెలిపారు.ఎన్ కౌంటర్లు...లొంగుబాట్లుదండకారణ్యంలో వరుస ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి.గత ఏడాది (2024)లో 934 మంది మృతిచెందగా 1045 మందిని అరెస్టు చెయ్యాగా అనేక మంది లొంగిపాయారు.ఈ ఏడాది ఇప్పటి వరకు 105 మంది ఎన్ కౌంటర్లలో మృతి చెందగా పదుల సంఖ్యలో లొంగుబాట్లు జరుగుతున్నాయి.ఆకురాలే కాలం కావడంతో అడవిలో నక్సల్స్ మరింత గడ్డు పరిస్థితులు ఎదురుకానున్నాయి.

# ఉగాది నుండి రేషన్ కార్డులకు సన్న బియ్యం సరఫరా

**సత్తుపల్లి మార్చి 20 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇల్లు నిర్మించి పేదవాడి ఇంటి కల సాకారం చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో పెనుబల్లి కల్లూరు మండలాల్లో రామచంద్రపురం పెద కోరుకొండ ఎర్ర బోయినపల్లి గ్రామాల్లో గురువారం పర్యటించి సుమారు మూడు కోట్ల రూపాయల విలువగల ఇందిరమ్మ ఇల్లు, సీసీ రోడ్లో, సైడ్ ట్రైన్స్, ఎస్సీ కమ్యూనిటీ హాల్స్, కు శంకుస్థాపన లు, ప్రారంభోత్స వాలు చేశారు. అనంతరం పై మండలాల్లో పలుచోట్ల జరిగిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానంలో చేసిన ఆరు గ్యారంటీలు ను ఆర్థిక వ్యవస్థ బాగో లేకపోయినప్పటికీ దశలవారీగా అన్ని అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. పేదవాడి ఇంటి కల సాకారం చేయాలని ప్రతి సంవత్సరం నాలుగు లక్షల 50 వేల ఇల్లు చొప్పున నిర్మాణాలు చేపట్టదలు చుకుందామని ప్రతి ఇంటికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం హెచ్చిస్తుందని మంత్రి అన్నారు. ప్రతి ఇంటికి నాలుగు దశల్లో ఇస్తున్న ఈ డబ్బులు ఫౌండేషన్ తర్వాత లక్ష రూపాయలు కిటికీ లెవెల్ తర్వాత లక్ష 25వేలు రూపాయలు స్లాబ్ లెవల్ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు చొప్పున ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయలు చొప్పున మొత్తం ఐదు లక్షలు సహాయం పేదల ఇంటి కోసం అందుతుందని మంత్రి పొంగులేటి అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లను సరిజేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్స రంలోనే 57,626 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు భర్తీ చేస్తూ వారికి నియామక పత్రాలు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు బృహత్తర కరమైన పథకం ఏర్పాటు చేశారని రాజీవ్ వికాస్ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి 5, వేలు మందికి తగ్గకుండా ఒక్కొక్కరికి 50, వేలు నుండి 4 లక్షల రూపాయల వరకు ప్రభుత్వం అందించటానికి యువతనుండి దరఖాస్తుల ఆహ్వానిస్తుందని మంత్రి పొంగులేటి చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయలేనిది 20 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేశామని సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు చొప్పున బోనస్ అందించామని పండించే ప్రతి ఎకరానికి 12 వేల రూపాయలు రైతు భరోసా కింద మొదటి విడత 6000 రూపాయలు నెలాఖరులోగా అందరికీ అందజేస్తామని మంత్రి పొంగు లేటి అన్నారు. మహిళలకు ఉచితబస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం 5,450 కోట్లు ఖర్చు చేశామని 200 యూనిట్లు ఉషిత విద్యుత్తు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా తదితర పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దే అని పొంగులేటి అన్నారు. జిల్లా కలెక్టర్ ముజుముల్ ఖాన్ మాట్లాడుతూ పేదల అభివృద్ధికి సొంత ఇల్లు ఉండటం అవసరమని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసిన తర్వాత వీటి అనుభవాల ద్వారా మిగతా ప్రాంతాల్లో ఇల్లు నిర్మాణాలు చేపడతామని ఆయన అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళా సంఘాలతో ప్రత్యేకంగా శ్రీ సిటీ క్యాంటీన్లను ఏర్పాటు చేశామని జిల్లాలో నాలుగువేల వరకు వివిధ వ్యాపారం యూనిట్లను మహి ళలతో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. అదేవిధంగా మహిళలకు జిల్లాలో రెండు పెట్రోల్ పంప్లను మహిళా సంఘాలు నిర్వహించేలా ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు హౌసింగ్ పీడీ భూక్య శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు దోమ ఆనంద్ బాబు, నీరజ చౌదరి కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేంద్ర గౌడ్ మిషన్ భగీరథ ఈ ఈ పుష్పలత జిల్లా ఆర్యవైశ్య సంఘం సత్తుపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందరావు వందనపు సత్యనారాయణ కాంగ్రెస్ నాయకులు తోట సుజలా రాణి గాదే చెన్నారావు అధికారులు అనాధికారులు హాజరైన వారిలో ఉన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు



**బోనకల్, ప్రభాతవార్త :**

బోనకల్ తహశీల్దార్ కార్యాలయంలో గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రం ఏర్పాటు చేసామన్నారు. వివిధ పనుల దృష్ట్యా తహశీల్ కార్యాలయానికి వచ్చే రైతులు, విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు మొదలగు వారి దాహార్తిని తీర్చే ప్రయత్నంలో భాగంగా చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గిర్ధావర్ నవీన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి జరిగే ఎస్. ఎస్. సి పరిక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాం

**- ఎమ్ఈఓ దామాల పుల్లయ్య**

**బోనకల్, ప్రభాతవార్త :**




పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమైన విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య సూచించారు. నేటి నుండి ఏప్రిల్ రెండో తేదీ వరకు పరీక్షలు జరగనుండగా, బోనకల్, జానకిపురం, రావినూతల పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 396 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. బోనకల్ మండలానికి చెందిన 44 మంది విద్యార్థులు మధిర మండలమైన సిరిపురంలోను, 32 మంది విద్యార్థులు చింతకాని మండలమైన నాగులవంచ పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యార్థులు నష్టపోయేలా ఎటువంటి అసత్య ప్రచారాలకు తావివ్వొద్దని కోరారు. పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.

## 27న మధిర బార్ ఎన్నికలు

**మధిర మార్చి 20 ప్రభాతవార్త :**


మధిర న్యాయవాదుల (బార్ అసోసియేషన్) ఎన్నికలు ఈనెల 27న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి తెల్లూరి వెంకట్రావు తెలిపారు. గురువారం నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యింది. నామినేషన్ల దాఖలు అనంతరం అధ్యక్ష పదవికి బోజెడ్ల పుల్లారావు,పల్లపోతుల కృష్ణారావు మధ్య పోటీ అనివార్యంగా మారింది. మిగిలిన నాలుగు స్థానాలకు ప్రధాన కార్యదర్శిగా జింకల రమేష్, ఉపాధ్యక్షులుగా గంధం శ్రీనివాసరావు,సంయుక్త కార్యదర్శిగా భైరవభట్ల రమణరావు,కోశాధికారిగా కాకాణి విజయ్ కుమార్ లు ఏకగ్రీవం గా ఎంపికయ్యారు. ఎప్పుడు బార్ ఎన్నికలు ఏకగ్రీవంగా పూర్తిచేసే ప్రక్రియ కొనసాగుతున్న క్రమంలో ప్రస్తుతం కొనసాగుతున్న అధ్యక్షుడు బోదేడ్ల పుల్లారావు మూడోసారి పోటీలో దిగడం పట్ల న్యాయవాదులు అసంతృప్తిని వ్యక్తం చేయడం గమనార్హం. నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ శనివారం ముగియనుండడంతో అధ్యక్ష పదవి ఎన్నిక కూడా ఏకగ్రీవం చేసేందుకు సీనియర్ న్యాయవాదులు సమాలోచనలు చేస్తున్నట్లు తెలిసింది. ఎన్నికల ప్రక్రియ నేపథ్యంలో అధ్యక్ష పదవికి ఎన్నిక 27న ఉ. 10.30 గం.ల నుంచి సాయంత్రం 4.30 గం.ల వరకు జరుగుతుందని , తదనంతర ఫలితాలు ప్రకటిస్తామని ఎన్నికల అధికారి తెల్లూరి వెంకట్రావు తెలిపారు.



## చేపల చెరువులో విష ప్రయోగం

**- పోలీసులకు ఫిర్యాదు**

**పాల్వంచ, మార్చి 20 – ప్రభాతవార్త:**



మండలంలోని ప్రభాత్‌నగర్ గ్రామంలో ఉన్న చెరువులో కొంత మంది ఈ నెల 19వ తేదీ రాత్రి విషప్రయోగం చేశారనిగ్రామానికి చెందిన పన్నాల శ్రీనివాసరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు 15 మంది ప్రైవేట్ వ్యక్తులు నా చెరువుపై దౌర్జన్యంగా విషప్రయోగం చేశారని, సుమారు 4 టన్నుల చేపలు చనిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం రూ.1.70 లక్షలు ఖర్చు అయిందని, తనకు న్యాయం చేయాలని, నింధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## 32 ద్విచక్ర వాహనాలు సీజ్

**దమ్మపేట, ఏజెన్సీ, మార్చి 20 ప్రభాతవార్త :**



సరైన పత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్టు దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని నాగపల్లి గ్రామంలో కార్డిన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. సరైన పత్రాలు చూపని ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి దమ్మపేట పోలీస్ స్టేషన్ తరలించారు. నాగుపల్లిలోని గ్రామస్తులతో దమ్మపేట ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, యువత చదువుపై శ్రద్ధ చూపడం ద్వారా ఉన్నతమైన ఉద్యోగాల్లో స్థిరపడాలని సూచించారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని తెలిపారు.కార్డెన్ అండ్ సెర్చ్ లో అశ్వరావుపేట, దమ్మ పేట పోలీసులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకరావాణా చేస్తే చట్టపరమైన చర్యలు

**- తహశీల్దార్ వి.రాఘవరెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి20 :**




మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి హెచ్చరించారు. ఆయన గురువారం మణుగూరు మండలంలో అక్రమంగా ఇసుకరవాణా చేస్తున్న 13ట్రాక్టర్లను పట్టుకొని తహశీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. మైనింగ్ రూల్స్ ప్రకారం మాత్రమే ఇసుక రవాణా చేయాలని, తప్పనిసరిగా అనుమతులు ఉండాలని, ఆర్టీఏ, పోలీసు వారి సూచనలు పాటించాలని ఆయన తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ ఘాతానికి గుర్రై వ్యక్తికి తీవ్ర గాయాలు

**- చికిత్స నిమిత్తం ఖమ్మం తరలింపు...**

**సత్తుపల్లి మార్చ్ 20 ప్రభాతవార్త :**





రైతు వ్యవసాయ పొలంలో ట్రాన్స్ఫారం ఫీజులు వేయటానికి స్తంభం ఎక్కిన ప్రైవేట్ మెకానిక్ మూడ్ రాందాస్ అనే వ్యక్తికి విద్యుత్ సరఫరా కావడంతో పైనుంచి కింద పడి తీవ్ర గాయాలైన సంఘటన ఏంసూరు మండలం ఎర్రగుంటపాడు లో గురువారం జరిగింది. విద్యుత్ శాఖ ఏడిఈ ప్రసాద్ బాబు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని ఎర్రగుంటపాడు గ్రామానికి చెందిన గాదే సత్యనారాయణ రెడ్డి అనే రైతు వ్యవసాయ పొలంలో విద్యుత్ మోటార్ ఫీజులు వేయటానికి ప్రైవేట్ మెకానిక్ గా పని చేస్తున్నా ఎం రాందాస్ ను గురువారం పిలవడంతో మధ్యాహ్నా సమయంలో ఫీజులు వేయటానికి స్తంభం ఎక్కి ప్రయత్నించగా విద్యుత్ సరఫరా కావడంతో రాందాస్ అనే వ్యక్తి పైనుంచి కింద పడటంతో తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. 11 కే ఈ విద్యుత్తు కావడం వల్ల ఎల్ సి తీసుకోకపోవడం వల్ల మూడు బ్లేడ్లు గాను రెండు బ్లేడ్ ఓపెన్ కాక మరొక బ్లేడు ఓపెన్ కాకుండా ఉండేటప్పటికీ అది గమనించకుండా రాందాస్ స్తంభం ఎక్కే టప్పటికీ విద్యుత్ సరఫరా అయి షాక్ గురై పైనుంచి కింద పడటంతో ఈ ప్రమాదం జరిగిందని ఏడి ప్రసాద్ బాబు తెలిపారు. ఇద్యుత్తు ఘాతకానికి గురైన ఎం రామదాసును హుటా హుటిన సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయగా మెరుగైన వైద్యం కోసం రాందాస్ నుఖమ్మం తరలించినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

## ఆలస్యంగా వెలుగు చూసిన సంఘటన

**- హోలీ పండుగ నాడు మహిళపై దాడి ...**

**పోలీసులకు ఫిర్యాదు**

**- కేసు నమోదు చేయని పోలీసులు.. నిర్లక్ష్యంగా వహిస్తున్నారంటూ ఆవేదన**

**పాల్వంచ క్రైం, మార్చి 20 – ప్రభాతవార్త:**

పాల్వంచ మండలం కిన్నెరసాని ప్రాజెక్టు వద్ద ఉన్న జూ పార్కులో పనిచేస్తున్న గుంటుపల్లి జ్యోతి రాజాపురంలో నివాసం ఉంటున్నారు. ఈనెల 14వ తేదీన హోలీ పండుగ సందర్భంగా ఉదయం తమ నివాసం వద్ద హోలీ ఆడుకుని డ్యూటీ సమయానికి విధుల నిమిత్తం కిన్నెరసాని జూపార్క్ వెళ్తుండగా మార్గమధ్యంలో అదే గ్రామానికి చెందిన కొంతమంది మహిళలు తనపై రంగుల చల్లేందుకు ప్రయత్నించగా తను డ్యూటీకి వెళుతున్నానని చెప్పినా వినకుండా కొంతమంది రంగులు పూయడంతో విధులకు వెళ్లలేకపోయింది. తిరిగి ఇంటికి వెళ్ళగా అదే గ్రామానికి చెందిన శివ అనే వ్యక్తి మద్యం మత్తులో ఇంటికి వెళ్లి తనను వ్రాయలేని భాషలో దుర్భాషలాడు బూతులు తిడుతూ కండువా జ్యోతి మెడలో వేసి పట్టుకుని జ్యోతిపై తీవ్రంగా కొట్టడం జరిగింది. దీంతో తనపై జరిగిన దాడి విషయమై పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఆ వ్యక్తిని సాయంత్రం వరకు స్టేషన్ లో ఉంచి వదిలేయడంతో జ్యోతి తీవ్ర మనస్తాపం చెందింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో మీడియా జ్యోతిని సంప్రదించగా జరిగిన విషయమంతా మీడియా ముందు చెబుతూ తనకు స్టేషన్లో న్యాయం జరగలేదని వాపోయింది పోలీసులు ఇకనైన కేసు నమోదు చేసి తనకు న్యాయం జరిగేలా చూడాలని జ్యోతి మీడియా ముందు వేడుకొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు లైన్స్ క్లబ్ చేయూత

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై సర్వం కూలిపోయిన ఎట్టపాక మండలంలోని తోటపల్లి గ్రామానికి చెందిన ధారా వెంకటేశ్వర్లు, కాటూరి నరసమ్మ కుటుంబాలకు లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో నక్క వెంకన్న, సిద్ధారెడ్డి ల సౌజన్యంతో నిత్యవసర వస్తువులను గురువారం అందించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులు చిట్టినీడు రామలింగేశ్వర రావు మాట్లాడుతూ .. తోటపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురై రెండు పూరీలు పూర్తిగా దగ్ధం అయిపోవడంతో ఆ రెండు కుటుంబాలు నిస్సహాయ స్థితికి చేరుకున్నాయని అన్నారు. సర్వం కోల్పోయిన రెండు కుటుంబాలకు ఆసరాగా ఉండాలనే లక్ష్యంతో వెంటనే స్పందించి రెండు కుటుంబాలకు సరిపోయే నిత్యవసర వస్తువులను లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో అందించడం అభినందినీయమని అన్నారు.

## ఇసుక ర్యాంపుల్లో జరిగే అక్రమాలపై సీబీసీఐటీ విచారణ చేయాలి

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలం (సిపిఐ ఎంఎల్ మాస్ లైన్) ప్రజాపంద ఆధ్వర్యంలో ఇసుక ర్యాంపుల వల్ల రైతులకు జరిగే నష్టాలని ర్యాంపులో జరిగే అక్రమాలను సిబిసిఐడి చేత విచారణ జరిపించాలని కోరుతూ చర్ల తాసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ చర్ల మండల కార్యదర్శి పాలెం సుక్కయ్య, డివిజన్ నాయకులు సాయన్న మాట్లాడుతూ.. ఇసుక అక్రమాలను వారి కట్టాలని మిర్చి మొక్కజొన్న రైతులకు న్యాయం చేయాలని అన్నారు.ఇసుక రాంపులకు రేసింగ్ కాంటాక్ట్ పద్ధతిని రద్దు చేసినప్పటికీ ఇప్పటికీ రీజనింగ్ కాంటాక్ట్ ఆధీనంలో ఇసుక ర్యాంపులు కొనసాగుతున్నాయని, చర్ల మండలంలో ఇసుక ర్యాంపులు పరిమితికి మించిన తీసి హైదరాబాద్ ఇతర పట్టణ కేంద్రాలకు తరలిస్తూ కోట్లాది రూపాయలని దన్నుకుంటున్న రేసింగ్ కాంట్రాక్టర్ కాంట్రాక్టర్ పై చర్యలు శూన్యమని వాపోయారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సిమిడి సుజాత, చర్ల మండల నాయకులు చింతకాయల సరళ, పాలెం నాగరాజు, కల్లూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డ్ లేకపోవడంతో అర్హత కోల్పోతున్న యువత

**-ప్రభుత్వం తక్షణమే స్పందించి నిబంధనలు మార్చాలి**

**-జనసేన పార్టీ నేత గోవిందు వెంకటేశ్వరరావు**

సారపాక, ప్రభాతవార్త :



రేషన్ కార్డ్ లేకపోవడంతో అర్హత యువత కోల్పోతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి నిబంధనలు మార్చాలని జనసేన పార్టీ నేత గోవిందు వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులకు అవకాశం కల్పించకపోవడంతో 12 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం లేక పెళ్లిళ్లు జరిగి వేరుగా నివాసం ఉంటున్న ఎందరో యువకులు ఇంకా తల్లిదండ్రులు రేషన్ కార్డులోనే కొనసాగుతూ వచ్చారని, కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించడంతో నిబంధనలు ప్రకారం పాత రేషన్ కార్డులు డిలీట్ అయితేనే కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకునే పరిస్థితి ఉండడంతో పలువురు యువకులు డిలీట్ ఆప్షన్ ద్వారా పాత రేషన్ కార్డులో డిలీట్ అయ్యారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు యువతకు చేయూతనందించేందుకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తీసుకొని వచ్చిందని, ఎంతో ఆశగా శిక్షణతో పాటుగా సబ్సిడీ రుణాలు లభిస్తాయని ఉపాధి పొందవచ్చునని ఆశతో ఈ పథకాన్ని దరఖాస్తు చేసుకోవడానికి ఈ సేవా సెంటర్లకు వెళ్తే అక్కడ నిర్వాహకులు వివరాలు నమోదు చేసే క్రమంలో రేషన్ కార్డ్ ఆప్షన్ వచ్చేసరికి ఇంతకుముందు పాత కార్డు డిలీట్ అయిన కారణంగా ఆ నెంబర్ కొడితే దరఖాస్తులు రిజెక్ట్ అవుతున్నాయని చెప్పడంతో యువకలు చాలా మంది నిరుత్సాహ పడుతున్నారని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని జనసేన బుర్గంపహాడ్ మండల నాయకులు గోవిందు వెంకటేశ్వరరావు కోరుతున్నారు.

## నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం

**-పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

బూర్గంపహాడ్, మార్చి21, ప్రభాతవార్త :



నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. బూర్గం పహాడ్ మండల కేంద్రంలో పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. మొత్తం 4పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, టి ఎస్ ఆర్ ఎస్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉప్పుసాక ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అదే పాఠశాలలో పరీక్ష రాయనున్నారు. మండల వ్యాౖపంగా 665 మంది విద్యార్థులు పరీక్ష రాయ నున్నారు. ఇప్పటికే పరీక్షా కేంద్రాల వద్ద అన్ని మోలిక వసతులు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి యదుసింహరాజు తెలిపారు. ప్రథమ చికిత్స కేంద్రాలతో పాటు మోలిక వసతులు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని తెలియజేశారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. 4 సూపరిండెంట్లు 4డి ఓ లు 36 మంది ఇన్విజిలేటర్లు ఆయా సెంటర్లలో సిట్టింగ్ స్క్వాడ్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లు పర్యవేక్షించనున్నారని తెలియజేశారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు .

## పర్ణశాల పీహెచ్‌సీను సందర్శించిన మలేరియా అధికారులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మలేరియా ఫైలేరియా అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య వారి బృందం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్ణశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను గురువారం సందర్శించారు. డాక్టర్ రేణుక రెడ్డితో మలేరియా డెంగ్యూ కేసుల గురించి చర్చించారు. అదేవిధంగా రక్త పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం మలేరియా కేసు నమోదు అయినటువంటి పులిగుండాల గ్రామాన్ని సందర్శించి ఆ మలేరియా కేసు ఇంటికి వెళ్లి వారి యొక్క ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి కీటక జనతా వ్యాధులపై వారికి అవగాహన కల్పించారు. నీటి నిల్వలు లేకుండా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అందరూ దోమతెరలు కట్టుకోవాలని, గుమ్మాలకు ,కిటికీలకు జాలీలు బిగించాలని సూచించారు. కార్యక్రమంలోఅసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ కుమార్ స్వామి, సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మారావు, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరావు, ల్యాబ్ టెక్నీషియన్ మురళి, సురేష్ ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

## ఎస్టి,ఎస్సీ,బీసీ,మైనారిటీ సంక్షేమానికి నిధులు పెంచాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 -26 బడ్జెట్‌ను పున ః సమీక్షించాలని మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం వైయస్ భవన్ లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ అధ్యక్షత జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ .. విద్యా వైద్యం, గృహ నిర్మాణం,వ్యవసాయ రంగానికి నిధులు పెంచాలని కోరారు. ఎస్ టి,ఎస్ సి,బి సి, మైనార్టీ సంక్షేమానికి బడ్జెట్లో కేటాయించిన దానికంటే అధిక నిధులు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మండల ఆదివాసి ప్రజల కలల స్వప్నమైన ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకానికి ఎటువంటి నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరమని వెంటనే నిధులు కేటాయించి పనులు మొదలు పెట్టాలని దీనివలన ఆదివాసి ప్రాంతాలన్నీ సస్యశ్యామలమవుతాయని ఆయన అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోకి ఇప్పుడు బడ్జెట్లో కేటాయించిన నిధులు కి పొంతనలేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొరసా చిలకమ్మ, శ్రీనుబాబు, బొల్లి సత్యనారాయణ, కొమరం చంటి,కాక కృష్ణ, సమ్మక్క, సీల్వ కుమార్,సరియం ప్రసాద్,సోయం పార్వతి, అపకా రంగయ్య, రాంబాబు, ఉబ్బ చిన్నారావు, కల్లూరు శ్రీను , పెనుబల్లి ప్రసాద్, కోడి వీరస్వామి, అపక సత్యం తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా సీఆర్‌పీఎఫ్ 217వ బెటాలియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



సీఆర్‌పీఎఫ్ 217వ బెటాలియన్ కార్ప్స్ తన 15వ రైజింగ్ డే బుధవారం ఘనంగా జరుపుకుంది. ఈ సందర్భంగా కార్ప్స్ ప్రధాన కార్యాలయం కొంటలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా కమాండెంట్ విజయ్ శంకర్, ఇతర అన్ని స్థాయిల సిబ్బంది అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం క్వార్టర్ గార్డ్ వద్ద సెరిమోనియల్ గార్డ్ గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కార్ప్స్ కమాండెంట్ సైనిక సదస్సులో ప్రసంగించారు. సిబ్బంది సేవలను కొనియాడారు.కార్యక్రమంలో సందర్భంగా, అరవింద్ పి. ఆనంద్ (సెకండ్ కమాండింగ్ ఆఫీసర్), నీర్ సింగ్ మీనా (సెకండ్ కమాండింగ్ ఆఫీసర్), సౌరభ్ కుమార్ సింగ్ (డిప్యూటీ కమాండెంట్), డి. రాజా ఇల్పరితి (అసిస్టెంట్ కమాండెంట్), క్లారెన్స్ (వి.ఎఫ్) తదితరులు పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్‌ఫార్మర్‌లు ప్రారంభం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక, రామకృష్ణాపురం, నర్సాపురం, సీతారామపురం, రేగుబల్లి గ్రామాల్లో విద్యుత్ అసౌకర్యాలను గుర్తించి నూతన ట్రాన్స్‌ఫార్మర్‌లను అమర్చగా గురువారం డివిజనల్ ఇంజనీర్ కే.జీవన్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ ప్రభాకర్‌రావు, ఏఈ మోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులు,దివ్యాంగులకు నిత్యావసరాలు పంపిణీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

యశోద పరివర్తన ఫౌండేషన్ సేవ సమితి నిర్వహణలో వృద్ధులు,దివ్యాంగులకు నిత్యవసర వస్తువులు బియ్యం, కందిపప్పు కూరగాయలను తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగులు సంఘం తరుపున గురువారంపంపిణి చేశారు. సందర్భంగా సంఘం అధ్యక్షుడు భూషణ్ రావు మాట్లాడుతూ .. యశోద ఫౌండేషన్ సేవలను కొనియాడారు.ఈ సేవలు పేదలకు, దివ్యాంగులకు ఎంతో ఆసరగా ఉంటుందని తెలిపారు. అదేవిదంగా గోళ్ళ భూపతి రావు మాట్లాడుతూ.. పేదలకు సహాయం చేయటం తమ బాధ్యతగా నిర్వహిస్తామని తెలియచేశారు. ఫౌండేషన్ అద్యక్షుడు కొమరిగిరి వేంకటేశ్వర్లు మాట్లాడుతూ, విశ్రాంత ఉద్యోగులు చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలియ చేసారు. ఇక ముందు కూడా పేదలకు సహాయ సహకారాలు అందచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు సుబ్బరాజు, హనుమంతరావు,తులసీదాస్, సత్యనారాయణ, మనికుమారి, రాయల రవి, యశోద ఫౌండేషన్ తరపున మేకల లత, అప్పణదాసు, అలవాల రాజా, వాల్మీకి, సత్యనారాయణ, జయ బాబు లబ్ధి దారులు పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# నేటి నుంచి 'పది' పరీక్షలు...

- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- జిల్లా వ్యాప్తంగా 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- హాజరుకానున్న 12,282 మంది విద్యార్థులు
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- మాల్ ప్రాక్టీస్‌ను నిరోధించేందుకు సమీపంలోని జిరాక్సు సెంటర్లు మూసివేత
- పరీక్షల నిర్వహణకు పోలీసుల గట్టి బందోబస్తు



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 20 – ప్రభాతవార్త:**

విద్యార్థి దశతో అతి ముఖ్యమైన ఘట్టం పదో తరగతి విద్య. పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయికి వెళ్లేందుకు, అర్హత సాధించేందుకు జరిగే బోర్డు పరీక్షలు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నుంచి ప్రారంబం కానున్నాయి. పదవ తరగతి పరీక్షల నిర్వహణ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో మొత్తం 73 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 12,282 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వారందరికీ ఆయా పాఠశాలల వారీగా హాల్ టిక్కెట్లు జారీ చేశారు. పరీక్షల నిర్వహణ కోసం 73 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, ఐదుగురు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ఏడుగురు రూట్ అధికారులు, 73 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 26 మంది సెంటర్ కస్టోడియన్లు, 73 మంది సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు. ప్రశ్నాపత్రాల రవాణా, పరీక్ష అనంతరం సమాధాన పత్రాలు బండిళ్లను పోస్టాఫీస్‌లకు తరలించేందుకు పోలీసు బందోబస్తు, పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమేరాలు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.

**- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పోలీసులు ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా 144 సెక్షన్ అమలు చేశారు. పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌ను నిరోధించేందుకు పరీక్షా కేంద్రానికి వంద మీటర్ల మేర జిరాక్సు సెంటర్లను మూసివేయించనున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. విద్యుత్ సరఫరా, నీటి వసతి, గాలి, వెలుతురు మంచిగా ఉండేలా, విద్యార్థులు అస్వస్థతకు గురికాకుండా ఉండేందుకు ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. మారుమూల ప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రాలకు విద్యార్థులను సకాలంలో తరలించేందుకు ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతోంది. పరీక్షలు సజావుగా జరిగేలా ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**- గత ఫలితాలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక కార్యాచరణ...**

గత ఏడాది పదో తరగతిలో జిల్లా సాధించిన ఉత్తీర్ణత శాతాన్ని దృష్టిలో పెట్టుకొని డీఈవో ఇప్పటికే ఎంఈవోలకు, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వారిని గ్రూపులుగా విభజించి వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేందుకు వారికి సులువుగా అర్థమయ్యే విధంగా, సమాధానాలు కూడా సులువైన పద్ధతిలో రాసేలాగా ఇప్పటికే తర్ఫీదు ఇచ్చారు. గత ఏడాది కంటే ఈ ఏడాది మంచి ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయిలో జిల్లా సత్తా చాటేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.

**- పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం : డీఈవో వెంకటేశ్వరచారి, భద్రాద్రి కొత్తగూడెం**



పదవ తరగతి పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమై వచ్చే నెల 4వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ నేపద్యంలో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. సీసీ కెమేరాల నిఘా మధ్య విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్ష సమయం కంటే గంట ముందుగానే విద్యార్థులు కేంద్రాలకు చేరుకోవాలి. విద్యార్థులను ప్రధాన గేటు వద్దనే సిబ్బంది నిశితంగా పరిశీలించిన తర్వాతనే అనుమతిస్తారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పరీక్ష సమయం కంటే ఐదు నిమిషాలు మినహాయింపు ఉంది. ఎవరూ ఆందోళన చెందవద్దు. ప్రశాంతంగా కూర్చొని పరీక్ష రాసి చదువుకున్న అన్ని సమాధానాలను మంచి హ్యాండ్ రైటింగ్‌తో రాయాలి. విద్యార్థులందరికీ ఆయన ఆల్‌దిబెస్టు చెప్పారు.

## ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి : డిఎస్పి రెహమాన్

**కొత్తగూడెం టౌన్, మార్చి 20 – ప్రభాతవార్త:**



విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయాలని డిఎస్పి రహమాన్ విద్యార్థులకు సూచించారు. లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురం ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు పరీక్ష కిట్స్ లను చీకటి కార్తీక్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడిని జయించి సమర్థవంతంగా పరీక్షలు రాసేలా ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. పరీక్షల సమయం దగ్గర పడుతుందని ఆందోళన చెందకుండా ఏకాగ్రతతో చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పరీక్షలు రాసి ఉత్తమమైన ఫలితాలను పొందాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరేలా.. ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష కిట్ల వితరణ చేశారు.

## సోదర భావాన్ని స్నేహ తత్వాన్ని పెంపొందించేవి ఇఫ్తారన విందులు

**రుద్రంపూర్, మార్చి 20 – ప్రభాతవార్త:**

మనిషి మంచి వాడిగా మానవతా విలువలు కలిగిన మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం. అలాంటి వారు తమ జీవితాలను సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద తమ జీవిత సౌధాలన్ని నిర్మింప చేసేదే ఉపవాస వ్రతమని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సంకు బాపన అనుదీప్ అన్నారు, గురువారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ మజీద్ లో పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగా జమున తహజీబ్ మన సంస్కృతిలో ఒక భాగం అని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అనేవారని కానీ నేడు కొందరు మతాల మధ్య విద్వేషం సృష్టించి లాభపడాలని చూస్తున్నారని అది మంచి పద్ధతి కాదని పండుగలు ఏమైనా అందరం కలిసికట్టుగా చేసుకుంటేనే బాగుంటుందని తమ పార్టీ ఎప్పటికీ సెక్యులర్ పార్టీ అని దీనిలో ఎలాంటి సందేహం లేదని ఆయన అన్నారు 30 రోజులపాటు ఉపవాస దీక్షను చేస్తున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు, అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నానుడితో అందరు అలవర్చుకుంటే బాగుంటుందని ఆయన అన్నారు కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు గూడెల్లి యాకయ్య, కలకోటి ఐలయ్య, బావు సతీష్, అజార్, ఉమర్ జమాతే ఇస్లామీ హింద్ సభ్యులు అబ్దుల్ బషీద్, ముస్లిం సోదరులు కరీం, సోను సాబ్, యాకూబ్, సమీర్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**- కొత్తగూడెం ఎంఈవో ప్రభుదయాళ్**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 20 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం మండలంలో గల 10వ తరగతి పబ్లిక్ పరీక్షల సెంటర్లలో ఏర్పాటు పూర్తయినట్లు ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్ తెలిపారు. చీఫ్ సూపర్ ఇంటెండెంట్‌లు డిపార్ట్మెంట్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, పరీక్ష నిర్వాహణవిధానాల గూర్చి నియమాలను స్పష్టం చేశారు. కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ విషయంలో బహు జాగ్రత్త వహించాలని సూచించారు. ఎవరు సెల్ ఫోన్లు ఉపయోగించకూడదని, పరీక్ష విధులకు సంబంధం లేని ఎవరినైనా కేంద్రంలోనికి అనుమతించవద్దని సూచించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ లకు తావు ఇవ్వకుండా విద్యార్థులు తమ తమ సామర్థ్యాల మేరకు ప్రశాంతంగా పరీక్షలు రాసే వాతావరణాన్ని కల్పించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సకల పరీక్షల సిబ్బందిని కోరారు. మండల పరిధిలో 1200 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. అందరూ ధైర్యంతో, నిబ్బరంగా, నిజాయితీగా పరీక్షలను రాయాలని కోరారు.



## ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ఫ్లెక్సీలకు పాలాభిషేకం

**జూలూరుపాడు, మార్చి 20 – ప్రభాతవార్త:**

స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లు ఎస్సీ రిజర్వేషన్ బిల్లు సంక్షేమ పథకాల అమలు రాజీవ్ యువ వికాస్ పథకాలతో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలంతా సంతోషంతో ఉండటంతో పండుగ వాతావరణం నెలకొని ఉన్నదని వారు పేర్కొన్నారు రిజర్వేషన్ల బిల్లులు ఆమోదం పలు పథకాల ఏర్పాటు చేయటం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, వేల్పుల నరసింహారావు దుద్దుకూరి మధుసూదన్ రావు నున్న కృష్ణయ్య లచ్చు నాయక్ పోతురాజు నాగరాజు నాగరాజు మోదుగు రామకృష్ణ భూక్య అమ్రు మెంతుల కృష్ణ బాబు మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## పేదలు, కష్ట జీవులు, కార్మికుల పార్టీ సీపీఐ

**- పోడు భూముల పట్టాల కోసం మరో ఉద్యమం చేపడతాం**

**- వలస ఆదివాసులకు అండగా ఉంటాం**

**- ముత్యాల విశ్వనాథం**



పాల్వంచ రూరల్, మార్చి 20 – ప్రభాతవార్త:

పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. గురువారం మండల పరిధిలోని ఉలవనూర్ బంజర పంచాయితీ చిరతానిపాడుగుంపు సీపీఐ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విశ్వనాథం మాట్లాడుతూ నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం, పార్టీ పటిష్ఠతకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. అనాదిగా పోడు సాగు చేసుకుంటున్న పోడు సాగుదారులందరికీ పట్టాలు అందించి రైతు భరోసా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గని అన్ని విధాల అభివృద్ధి చేయటానికి, నియోజకవర్గ పరిధిలోని ఏజెన్సీ గ్రామాలను మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి పంచాయతీలో సిపిఐకు ప్రాతినిధ్యం వచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, మండల నాయకులు ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, వేములపల్లి శ్రీను, కొంగర అప్పారావు, అమృత్తరావు, బాలాజీ, రేగు కృష్ణ, బాలు స్వర్ణలత రమణ బాలాజీ తదితరులు పాల్గొన్నారు. సభ అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీని 11 మందితో ఎన్నుకోవడం జరిగింది. చిరతానిపాడుగుంపు శాఖ కార్యదర్శిగా మాడే చుక్కారావ్, సహాయ కార్యదర్శిగా సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.




## నేటి నుంచే పదో తరగతి పరీక్షలు

**- పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి ఎంఈఓ సత్యనారాయణ**

చంద్రుగొండ ప్రభాతవార్త :



పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి ఈనెల 21 నుంచి ఏప్రిల్ 2వ తేదీల వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలో జరగనున్నాయి చంద్రుగొండ లోని రెండు పరీక్షా కేంద్రాల్లో జరుగునున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ చెప్పారు. చంద్రుగొండ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 135 మంది సెయింట్ జోసెఫ్ పాఠశాలలో 140 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని ఆయన తెలిపారు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు 9 గంటల వరకు పరీక్ష హాలుకు చేరుకోవాలన్నారు 9:35 నిమిషాలు దాటితే విద్యార్థులను పరీక్షలకు అనుమతించారని ఆయన తెలిపారు. స్థానికంగా ఉండే జిరాక్స్ సెంటర్లు పరీక్షల సమయం వరకు మూసివేయాలని ఆదేశించారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ దీపాలు ఫ్యాన్లు, అలాగే ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షలకు సూపర్డెంట్లుగా వెంకటేశ్వరరావు, నాగరాజు, డిపార్ట్మెంట్ అధికారులుగా మంగవేణి, వెంకటేశ్వర్లు, ఉన్నారన్నారు.

## పాల్వంచ లో ఘనంగా ఈటెల రాజేందర్ జన్మదిన వేడుక

పాల్వంచ టౌన్, మార్చి 20 – ప్రభాతవార్త:

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాల్వంచ లోని ధమ్మపేట సెంటర్ లో బీజేపీ కార్యకర్తలు మరియు నాయకులు కలసి బీజేపీ జాతీయ నాయకులు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ గారి పుట్టిన రోజు సందర్భంగా ధమ్మపేట సెంటర్ లో కేక్ కట్ చేశారు. అనంతరం పాల్వంచ లోని కొంతమంది పేదలకు బిర్యానీ పంచారు. అనంతరం పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు... తెలంగాణ రాష్ట్రము లో బడుగుబలహీన వర్గాలకు ఒక పెద్ద అన్న లాగ అను నిత్యం ప్రజా సమస్యల కోసం పోరాటం చేసే వ్యక్తి ఈటెల రాజేందర్ గారు అని,ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు ఈటెల రాజేందర్ గారు అన్నారు.సమస్య ఉందని రాష్ట్రము నలుమూలలా నుండి ఎవ్వరు వచ్చిన సహాయం చేసే మంచి గుణం ఉన్న మహానుభావుడు ఈటెల అని అన్నారు.అనేక సంవత్సరాలుగా ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్న ఎటువంటి తారతమ్యం లేకుండా సాదాసీదా గా ప్రజల తో ప్రజల్లో కలసి పోయే వ్యక్తి ఈటెల రాజేందర్ గారు అన్నారు.భవిషత్ లో తెలంగాణకు దిక్చుచి ఈటెల రాజేందర్ గారే అని అన్నారు ఈటెల రాజేందర్ గారి లాంటి వ్యక్తి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని యావత్ తెలంగాణ బలహీన వర్గాల



ఆశీస్సులు ఈటెల గారికి ఉంటాయి అని అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షులు గంధం ప్రసాద్ గౌడ్,పట్టణ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు,పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్,గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్, మండల కిషన్ మోర్చ అధ్యక్షులు, రమేష్, నారాయణ, చిప్పకాళ్ళ శ్రీను, రాంరెడ్డి, విజయ్, కిరణ్, కిట్టు, సీతారాములు, శేఖర్, హాథిరామ్, రుద్ర, శ్రీను , వీరన్న, నరేందర్, రాంబాబు, సత్యం, వినోద్ తదితరులు పాల్గొన్నారు

## ఆరు గ్యారెంటీలను విస్మరించేలా రాష్ట్ర బడ్జెట్

**- సిపిఎం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య**

ములకలపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ ఆరు గ్యారెంటీలను విస్మరించేలా ఉందని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు అన్నవరపు కనకయ్య ఆరోపించారు. గురువారం ములకలపల్లి సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్థికశాఖ మంత్రి భట్టివిక్రమార్క రూ.3,04,965కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారని కాని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు బడ్జెట్ కేటాయింపులు పొంత లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా ఉందని ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ సంపూర్ణంగా అమలు అయ్యే పరిస్థితి లేదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమానికి, విద్య, వైద్యం, వ్యవసాయం, గృహనిర్మాణ రంగాలకు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలైన మహిళకు రూ.2500లు, యూత్ డిక్లరేషన్ హామీలు, నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్‌ల ఊసే లేదని అన్నారు. బడ్జెట్‌లో యువజన రంగానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. అంతే కాకుండా బడ్జెట్‌లో కేటాయించిన ప్రతీపైసా రాష్ట్ర సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రావూజా, ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, మంచాల సారయ్య, గుగులోత్ రవీందర్, కీసరి వెంకటరావు, బుగ్గా వెంకటనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసము పథకంలో మార్పులు చేయండి

**- బిజెపి పార్టీ సీనియర్ నాయకులు భోగి కృష్ణ**

చంద్రుగొండ ప్రభాతవార్త :

రాజీవ్ యవ వికాసం పథకంలో కొన్ని మార్పులు చేయాలని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బోగి కృష్ణ ఎంఎస్సీ బీఈడీ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రభుత్వము యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకమును స్వాగతిస్తున్నామన్నారు. కానీ పథకం యొక్క అర్హత విషయాలు కొన్ని ఇబ్బందికరంగా ఉన్నాయని ముఖ్యంగా ఈ పథకముకు తెల్ల రేషన్ కార్డును పరిగణలోకి తీసుకున్నారు. కానీ గత ప్రభుత్వము తెల్ల రేషన్ కార్డులు ఇవ్వలేదు. ప్రస్తుత ప్రభుత్వము ఏడాది పూర్తవుతున్నప్పటికి కూడా ఒక్క తెల్ల రేషన్ కార్డును కూడా మంజూరు చేయలేదు. ప్రభుత్వాలే రేషన్ కార్డులు ఇవ్వకపోతే ప్రభుత్వ పథకాలకు తెల్ల రేషన్ కార్డును ఎలా పరిగణలోకి తీసుకుంటారు అని ప్రశ్నించారు. అదేవిధంగా 18 నుండి 35 సంవత్సరాలు లోపు ఉన్న వారే దరఖాస్తు చేసుకోవాలని అనే నిబంధన పెట్టడం కూడా సరైనది కాదన్నారు. కనీస వయసు 45 సంవత్సరాల వరకు ఉండే విధంగా చూడాలని. అదేవిధంగా ఈ పథకాలను బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనార్టీ వారే అర్హులు అంటూ ఉంది. కానీ ఓసి కులాల్లో కూడా నిరుపేద నిరుద్యోగులు ఉన్నారని. అదేవిధంగా రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కూడా అమల్లో ఉంది. మరి వారిని ఎందుకు అనర్హులుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందో అర్థం కావడం లేదన్నారు. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈ అంశాలను గుర్తించి రేషన్ కార్డులు లేని వారిని, 45 సం వయస్సు వరకు, ఓసి వారికి కూడా అవకాశం ఇచ్చే విధంగా మార్పులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కెపాసిటర్లు ఏర్పాటు

**- మండల విద్యుత్ ఏడీఈ రవికుమార్**

చంద్రుగొండ ప్రభాతవార్త :



ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకే కెపాసిటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏడీఈ రవికుమార్ చెప్పారు. చంద్రుగొండ మండలంలోని ఆరు గ్రామాల్లో గురువారం 600 కె.వి.ఆర్ ఏ కెపాసిటర్లను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒక్కోక్క కెపాసిటర్ రూ లక్ష వెచ్చించి విద్యుత్ శాఖ సరఫరా చేసిన కెపాసిటర్లను ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చంద్రుగొండ విద్యుత్ ఉపకేంద్ర పరిధిలోని రావికంపాడు బెండలపాడు సీతయ్య గూడెం పోకల గూడెం విద్యుత్ ఉపేంద్ర పరిధిలో వెంకటాయ తండా రేపల్లెవాడ గానుగుపాడు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు కెపాసిటర్ల ఏర్పాటుతో రైతులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తున్నామన్నారు రైతులు విద్యుత్ మోటార్లు కాలిపోకుండా ఈ కెపాసిటర్లు కాపాడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మండల విద్యుత్ శాఖ ఏఈ ఎంఎల్ నరసింహారావు, సబ్ ఇంజనీర్ నితిన్ రెడ్డి విద్యుత్ శాఖ ఎస్ఎల్ ఐలు, లైన్మెన్లు పాల్గొన్నారు.

# నేటి టెన్త్ పబ్లిక్ పరీక్షలకు పూర్తి ఏర్పాట్లు

**- 5 నిమిషాల ఆలస్యానికి వెసులుబాటు**

**- మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్**

**మధిర మార్చి 20 ప్రభాతవార్త :**

నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న పదవ తరగతి పరీక్షలకు మధిర మండలంలో పూర్తి ఏర్పాట్లు చేసినట్లు వై. ప్రభాకర్ తెలిపారు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిమిత్తం మధిర పట్టణం లోని 4 పరీక్షా కేంద్రాలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిరిపురం పరీక్షా కేంద్రం నందు పరీక్షల నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మధిర మండలం నుండి 1049 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. వీరికి గాను మధిర పట్టణంలో ఐదు సెంటర్లు తిరుపురం లో ఒక పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మధిర టౌన్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (సీపీఎస్) నందు 180 మంది విద్యార్థులు, టీవీఎం ఉన్నత పాఠశాల లో 230, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో 160, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (హ. వా) నందు 160 , ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిరిపురం నందు 257 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఎంఈఓ తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో



విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా ఫర్నిచర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతున్నదని, త్రాగునీరు , వైద్య సిబ్బందిని , పరీక్ష నిర్వహణ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని ఎంఈఓ తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ గా తోట నరసింహారావు, మురళీమోహన్, డి వెంకటేశ్వర్లు, విజయశ్రీ, సాధు సమాధానం, కొమ్ము శ్రీను, వెంకట్రావమ్మ, స్వప్న, నారాయణ దాస్, వీరయ్య, కస్టోడియన్ ఎస్ కె నాగూర్ వలి, సి సెంటర్ కస్టోడియన్ పోలె సుధాకర్ తదితరులు బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు అందరూ సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి 5 నిముషాల వరకు మాత్రమే లోపలికి అనుమతి ఉంటుందని, ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు ధరించి రాకూడదని తెలిపారు.




# భయంతో కాదు బాధ్యతతో రాయాలి...



**చింతకాని ప్రభాతవార్త మార్చి 20:**

పదోతరగతి పరీక్షలు రాసే విద్యార్థులు భయంతో కాకుండా బాధ్యతతో రాసి మంచి ఫలితాలు సాధించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,సొసైటీ డైరెక్టర్ కిలారు మనోహర్ సూచించారు మండల పరిధిలోని లచ్చగూడెం కస్తూర్బా గాంధీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని లకు పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ అంద జేశారు ఈ సందర్భంగా కిలారు మనోహర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్కులతో పదవ తరగతి పాస్ అవ్వాలని మీ తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకుని రావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ శాంతకుమారి , ఉపాధ్యాయురాలు ,ఆత్మ డైరెక్టర్ కోప్పల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం

**- ఎర్రు పాలెం కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు బొబ్బిళ్ళపాటి బాబురావు**

**ప్రభాతవార్త ఎర్రుపాలెం :**

తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం చారిత్రాత్మకమని, దేశంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు బొబ్బిళ్ళపాటి బాబురావు హర్షం వ్యక్తం చేశారు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఉభయసభల్లో ఏకగ్రీవంగా ఆమోదం పొందడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ, మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇతర మంత్రులకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు బొబ్బిళ్ళ పాటి బాబురావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు గురువారం సాయంత్రం రామన్నపాలెం గ్రామంలోని ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంలో రాహుల్ గాంధీ పాత్ర చాలా గొప్పదన్నారు, దళిత జాతిలో దేవుడిలా నిలిచారని పేర్కొన్నారు ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీల ఎమ్మెల్యేలు మద్దతు తెలపటం అభినందనీయమని తెలిపారు వర్గీకరణ కోసం 30 ఏళ్లగా మాదిగలు, మాదిగ ఉప కులాలు పోరాటం చేస్తున్నారని ఈ పోరాటంలో అనేక కుటుంబాలు త్యాగాలు చేశాయని పేర్కొన్నారు కొందరు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటంలో కీలకంగా వ్యవహరించాలని గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల సంక్షేమం కట్టుబడి ఉందని దేశానికి మొదటి దళిత ముఖ్యమంత్రి అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు 1960లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దామోదర సంజీవయ్య ను సీఎంగా నియమించడం దళితుల అభివృద్ధికి అభ్యున్నతికి కాంగ్రెస్ కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనం చెప్పారు ఏఐసీసీ అధ్యక్షుడిగా మల్లికార్జున కార్గేను నియమించటమే కాంగ్రెస్ దళితుల సంక్షేమానికి ప్రాధాన్య ఇవ్వటం నిదర్శనం అన్నారు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే మొట్టమొదటిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ శాసనసభలో తీర్మానం చేశారని చెప్పారు ఈ నేపథ్యంలో దీనికోసం ప్రత్యేక మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి న్యాయ నిపుణుల సలహాలు తీసుకొని వన్ మ్యాన్ కమిషన్ షమీం అక్తర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారని తెలిపారు ఆ కమిషన్ నివేదిక ప్రకారం 59 ఉప కులాలకు మూడు విభాగాలుగా విభజించి 15 రిజర్వేషన్ కల్పించిందని పేర్కొన్నారు దళితుల హక్కులు పరిరక్షించడమే వారిలో సమానత్వం తీసుకురావడానికి ముందడుగు పడిందని చెప్పారు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందేలా అహర్నిశలు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు వేల్పుల వెంకటేశ్వర్లు, బొబ్బిళ్ళపాటి శ్యామ్, సుధీర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారుకాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు ( డైరెక్టర్ ఆత్మ కమిటీ) బొబ్బిళ్ళపాటి బాబురావు తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం



చారిత్రాత్మకమని, దేశంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు బొబ్బిళ్ళపాటి బాబురావు హర్షం వ్యక్తం చేశారు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఉభయసభల్లో ఏకగ్రీవంగా ఆమోదం పొందడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ, మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇతర మంత్రులకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు బొబ్బిళ్ళ పాటి బాబురావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు గురువారం సాయంత్రం రామన్నపాలెం గ్రామంలోని ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంలో రాహుల్ గాంధీ పాత్ర చాలా గొప్పదన్నారు, దళిత జాతిలో దేవుడిలా నిలిచారని పేర్కొన్నారు ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీల ఎమ్మెల్యేలు మద్దతు తెలపటం అభినందనీయమని తెలిపారు వర్గీకరణ కోసం 30 ఏళ్లగా మాదిగలు, మాదిగ ఉప కులాలు పోరాటం చేస్తున్నారని ఈ పోరాటంలో అనేక కుటుంబాలు త్యాగాలు చేశాయని పేర్కొన్నారు కొందరు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటంలో కీలకంగా వ్యవహరించాలని గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల సంక్షేమం కట్టుబడి ఉందని దేశానికి మొదటి దళిత ముఖ్యమంత్రి అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు 1960లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దామోదర సంజీవయ్య ను సీఎంగా నియమించడం దళితుల అభివృద్ధికి అభ్యున్నతికి కాంగ్రెస్ కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనం చెప్పారు ఏఐసీసీ అధ్యక్షుడిగా మల్లికార్జున కార్గేను నియమించటమే కాంగ్రెస్ దళితుల సంక్షేమానికి ప్రాధాన్య ఇవ్వటం నిదర్శనం అన్నారు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే మొట్టమొదటిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ శాసనసభలో తీర్మానం చేశారని చెప్పారు ఈ నేపథ్యంలో దీనికోసం ప్రత్యేక మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి న్యాయ నిపుణుల సలహాలు తీసుకొని వన్ మ్యాన్ కమిషన్ షమీం అక్తర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారని తెలిపారు ఆ కమిషన్ నివేదిక ప్రకారం 59 ఉప కులాలకు మూడు విభాగాలుగా విభజించి 15 రిజర్వేషన్ కల్పించిందని పేర్కొన్నారు దళితుల హక్కులు పరిరక్షించడమే వారిలో సమానత్వం తీసుకురావడానికి ముందడుగు పడిందని చెప్పారు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందేలా అహర్నిశలు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు వేల్పుల వెంకటేశ్వర్లు, బొబ్బిళ్ళపాటి శ్యామ్, సుధీర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: మడుపల్లి

**చింతకాని ప్రభాతవార్త మార్చి 20 :**

పల్లెల పరిపూర్ణంగా అభివృద్ధి చెందటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఖమ్మం ఏఎంసీ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ పేర్కొన్నారు మండల పరిధిలోని చిన్న మండవ గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క సిఫారసు మేరకు మంజూరైన తొమ్మిది లక్షల రూపాయల సిసి రోడ్డుకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మడుపల్లి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో పల్లెలన్నీ సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ ధ్యేయం అన్నారు అభివృద్ధినే లక్ష్యంగా డిప్యూటీ సీఎం చొరవ తీసుకుంటున్నారని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు బీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు నాయకులు మరిదు రామకృష్ణ , వెంకట రాములు ,దోకుపర్తి గోపాలరావు ,శ్యామకూరి రామారావు ,సిపిఐ నాయకులు తుపాకీల సైదులు ,గుండ్ల వెంకటేశ్వర్లు ,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పదవ తరగతి పరీక్షలు

**ముదిగొండ ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటి ఉదయం 9:30 గంటల నుండి 12:30 సమయం వరకు పదవ పరీక్షల జరగనుంది. ఇందులో భాగంగా ముదిగొండ మండలంలో పదవ తరగతి పరీక్షలు వ్రాసేందుకు వీలుగా ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి రమణయ్య తెలిపారు. ముదిగొండ



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లలో 126 మంది, బాణాపురం 153, మేడేపల్లి 77, ముత్తారం 47, వల్లభి 47, మొత్తం 450 మంది విద్యార్థులు నేడు పరీక్ష రాయనున్నారు. పరీక్ష రాసేందుకు నిర్దేశించిన సమయం కంటే విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ముందుగానే చేరుకోవాలని ఎంఈఓ రమణయ్య తెలిపారు.

# పదవ తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి ఒక మైలురాయి

**- పదవ తరగతి విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 20 - ప్రభాతవార్త:

శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న ప్రతి విద్యార్థికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో ప్రాధాన్యతను గల పదవ తరగతి పరీక్షలు ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని కలెక్టర్ తెలిపారు. పది పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి మైలురాయి అని, ఈ మైలురాయిని అధిగమించడానికి మీరు ఎంత దృఢంగా నిలబడతారో తదుపరి మీ ఉజ్వల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఈ పరీక్షల సమయంలో ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయడం ద్వారా



విజయం సాధించగలరని ఆయన తెలిపారు. పరీక్షల్లో విజయానికి ప్రణాళిక బద్ధంగా చదివి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలు అంటే భయపడకుండా అన్ని ప్రశ్నలకు మంచిగా స్పష్టంగా సమాధానాలు రాయాలని సూచించారు. మానసిక ఒత్తిడిని అధిగమించి, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. జిల్లాలో 73 పరీక్ష కేం ద్రాలు ఏర్పాటు చేయగా 12,282 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు 73 మం ది చీఫ్ సూపరింటెండెంట్లు, ఐదుగురు ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఏడుగురు రూట్ అధికారులు. 73 మంది డిపార్టుమెంటల్ అధికారులు, 26 మంది సెంటర్ కస్టోడియన్లు, 73 మంది సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. ప్రశ్నపత్రాల రవాణా, పరీక్ష అనంతరం సమాధానపత్రాల బండిల్లను పోస్టా ఫీసులకు చేరవేసేందుకు పోలీసు బందోబస్తు, పరీక్ష కేంద్రాల వద్ద సిసి కెమెరాలు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, మాల్ ప్రాక్టీస్ ను నిరోధించేందుకు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసి వేసే విధంగా తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులందరూ పరీక్షా కేంద్రాల వద్దకు సకాలంలో చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్ సర్వీస్ లు నడిపేలా ఆర్టీసీ అధికారులు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయడానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులందరూ 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా రాయాలని తద్వారా నూరు శాతం ఫలితాలు సాధించి రాష్ట్రంలో ఉత్తీర్ణత శాతంలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ద బెస్ట్

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులు మనసులో ఎటువంటి భయాందోళనలు పెట్టుకోకుండా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ధైర్యంగా ఏకాగ్రతతో మనసు పెట్టి ప్రత్యేక దృష్టి సారించి పరీక్షలు బాగా రాసి, ఏ గ్రేడ్ లో పాస్ కావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు మంచిగా రాస్తే మీకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, మనస్ఫూర్తిగా బెస్ట్ విషెస్ తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. శుక్రవారం నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు విషెస్ తెలియజేస్తూ, ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసే ఈ పరీక్షలు మీరు ప్రశాంతంగా వ్రాసేందుకు సంబంధిత హెచ్ఎం, ఉపాధ్యాయులు అన్ని ఏర్పాట్లు చేశారని, విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కావద్దని, భయపడవద్దని, నిర్భయంగా ధైర్యంగా పరీక్షలు రాయాలని, ఈ పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి మైలురాయని, ఈ మైలురాయిని అధిగమించడానికి మీరు ఎంత దృఢంగా నిలబడతారో మీ ఉజ్వల భవిష్యత్తుకు ఆధారపడి ఉంటుందని, విద్యార్థులు ఈ పరీక్షల



సమయంలో ధైర్యంతో ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయడం ద్వారా విజయం సాధిస్తారని, పరీక్షల్లో విజయం సాధించడానికి ప్రణాళికబద్ధంగా చదివి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పరీక్షలు అంటే భయపడకుండా అన్ని ప్రశ్నలకు స్పష్టంగా సమాధానాలు రాయాలని, మానసిక ఒత్తిడిని అధిగమించి, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు 55, వసతిగృహాలు 21, బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు 03, మొత్తం 79 ఇన్స్టిట్యూషన్లలో 2665 మంది 10వ తరగతి గిరిజన విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారని ఇందులో బాలురు 1423, బాలికలు 1242 కలిపి 2665 మంది పిల్లలు పరీక్షలకు హాజరవుతున్నారని, అందుకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, విద్యార్థినీ విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరవేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పిల్లల వెంట పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్లడానికి ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి ఎంతో ప్రతిష్టాత్మకమైన పరీక్షల్ని ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని, పరీక్షలు జరుగు సమయంలో వైద్య సిబ్బంది ప్రతి పరీక్షా కేంద్రంలో అందుబాటులో ఉండాలని, పారిశుద్ధం, త్రాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం, తప్పనిసరిగా ఉండాలని, విద్యార్థిని విద్యార్థులు అస్వస్థతకు గురి అయితే తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు ఆస్కారం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు సమర్ధవంతంగా నిర్వహించి ఐటిడీఏకు మంచి పేరు తేవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పిల్లలందరూ ఎటువంటి భయం లేకుండా, ఒత్తిడికి గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పరీక్షలు బాగా రాసి నూరు శాతం ఫలితాలు సాధించి రాష్ట్రంలోని ఐటీడీఏల కంటే భద్రాచలం ఐటీడీఏ లోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించి అగ్రస్థానంలో నిలపాలని ఆయన తెలుపుతూ పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు మనస్ఫూర్తిగా దీవిస్తున్నానని ఆయన తెలిపారు.

# టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**పరీక్షలు వ్రాయనున్న 249 మంది విద్యార్థులు**

**ఎంఇఓ సత్యనారాయణ వెల్లడి**

ములకలపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:

నేటి నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షలకు ములకలపల్లి మండలంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి జి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ క్రమంలో గురువారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలకు 249 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరౌతారని ఇందులో ములకలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో



130 మంది, టిఎస్‌డబ్ల్యు ఆర్ స్కూల్ పరీక్షా కేంద్రంలో 119 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. పరీక్షలకు సంబంధించిన అన్ని వసతులను కేంద్రాల వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షా కేంద్రానికి విద్యార్థులు 8-30 నుండి 9-35నిమిషాల వరకూ అనుమతి ఇస్తారని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్ష జరుగు సమయంలో జిరాక్స్ సెంటర్‌లను మూసివేసి ఉంచాలని, పరీక్ష కేంద్రానికి విద్యార్థులు గాని, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది గాని ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్స్, గాడ్జెట్‌లను తీసుకురావద్దని పేర్కొన్నారు. వీటితో పాటు పరీక్ష కేంద్రాల వద్ద సిసి కెమెరాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కావున విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా చూడాలని సిబ్బందికి సూచించారు.

# గణనీయంగా పెరిగిన రాముడి ఆదాయం

**-భద్రాద్రి రాములోరి ఆదాయం సుమారు రూ.కోటిన్నర**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త ::

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి హుండీ ఆదాయం గణనీయంగా పెరిగింది. గురువారం దేవస్థానం ఆవరణంలో చిత్రకూటమండపంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పర్యవేక్షణలో హుండీలను తెరిచి లెక్కించారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ ... హుండీలలో మొత్తం రూ.1,14,60,041లు వచ్చాయని వెల్లడించారు. ఇందులో బంగారం 133 గ్రాములు, వెండి 1,262 గ్రాములు వచ్చాయని, అదేవిధంగా విదేశీ కరెన్సీ అయిన కెనడా డాలర్స్ 50, యూఎస్ఏ 293 డాలర్స్, సింగపూర్ 7 డాలర్స్, యూరోస్ 10 యూరోస్, బ్యాంకు ఆఫ్ మలేషియా 50 రింగిట్స్, చైనా 5 యువన్, కతర్ రియట్ 2 రియాట్, సౌదీ అరేబియన్ 1 రియల్, నేపాల్ 5 రూపీస్, యునైటెడ్ లోపల ఉన్న ఎమిరేట్స్ 10 ధిరామ్స్ సమకూరాయని వివరించారు. చివరి సారిగా హుండీను గత నెల అయిన ఫిబ్రవరి 06వ తేదీన లెక్కించడం జరిగిందని పేర్కొన్నారు.



# జమలాపురం ఆలయ హుండీ ఆదాయం రూ.32.86లక్షలు

ఎర్రుపాలెం, మార్చి 20, ప్రభాతవార్త:



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం హుండీని గురువారం లెక్కించారు. 91రోజులకుగానూ హుండీ లెక్కింపు ద్వారా రూ.32,86,315ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో కె.జగన్మోహన్‌రావు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమాన్ని ఖమ్మం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ కార్యనిర్వహణ అధికారి కె.వేణుగోపాలచార్యులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జమలాపురం దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, ఆలయ సూపరింటెండెంట్ కె.విజయకుమారి, ఆలయ అర్చకులు, శ్రీసత్యసాయి సేవసమితి సభ్యులు పాల్గొన్నారు.

# పరీక్ష రాసే 10వ తరగతి విద్యార్థులకు ఆర్టీసీ బస్సు ప్రయాణం ఉచితం

**-భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఎస్ఎస్ఈ పరీక్షలు విద్యార్థులకు హాజరయ్యే పురుష విద్యార్థులు తమ నివాసం నుంచి పరీక్ష కేంద్రానికి హాల్ టిక్కెట్ ఆధారంగా ఉచితంగా ప్రయాణించవచ్చునని భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పరీక్షల సమయంలో అయిన మార్చి 21 నుంచి ఏప్రిల్ 04వ తేదీ లోపు సెలవు దినం అయినప్పటికి కూడా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందని, అదేవిధంగా ఉచిత/రాయితీ బస్‌పాస్‌తో పాటు, హాల్‌టిక్కెట్ ఆధారంగా గమ విద్యార్థులను కోంబీ టికెట్‌తో ఎక్స్‌ప్రెస్ బస్సులలో కూడా అనుమతించబడతారని, యధావిధిగా మహాలక్ష్మి పథకం కింద మహిళా విద్యార్థులకు జీరో ఫేర్ టిక్కెట్లను సాధారణ విధానం ప్రకారం జారీ చేయబడుతుందని తెలియజేశారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 10వ తరగతి పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణత కావాలని ఆకాంక్షించారు.

# మనకు ఉపయోగం పడని వస్తువులు ఇతరుల అవసరాలకు అందించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సహాయం చేయాలనుకున్న వారికి మంచి ప్లాట్ ఫాం వాల్ ఆఫ్ కైండ్ నెస్**

**మీకు అవసరమైనది తీసుకోండి, అవసరం లేనిది వదిలేయండి**

**వాల్ ఆఫ్ కైండ్ నెస్ గోడ ర్యాక్ లకు సేవా చేసే అవకాశంగా వాడుకుందాం**

**వాల్ ఆఫ్ కైండ్ నెస్ గోడ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి**

**వాల్ ఆఫ్ కైండ్ నెస్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, మార్చి 20, ప్రభాతవార్త**

మన ఇంట్లో మనకు అవసరం లేని వస్తువులు ఇతరులకు ఉపయోగ పడవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన ఆసుపత్రి ఎదురుగా వాల్ ఆఫ్ కైండ్ నెస్ గోడను అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైన్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. వాల్ ఆఫ్ కైండ్ నెస్ కార్యక్రమం క్రింద జిల్లా ప్రధాన ఆసుపత్రికి ఎదురుగా ఉన్న గోడ వద్ద ప్రజలు తమ ఇంట్లో అవసరం లేని వస్తువులు, పాత సామాన్లు, బట్టలు వదిలితే అవి అవసరం ఉన్నవారు తీసుకొని వెళ్తారని తెలిపారు. శుభ్రంగా ఉపయోగించదగిన, పాడైపోని దుస్తులు, బూట్లు, పుస్తకాలు, పాత్రలు, ఏదైనా ఇతర వస్తువులను వదిలి వేయాలని అన్నారు. వాల్ ఆఫ్ కైండ్ నెస్ గోడ వద్ద ఎట్టి పరిస్థితుల్లో ఆహార పదార్థాలు వదిలివేయొద్దని కలెక్టర్ తెలిపారు. వాల్ ఆఫ్ కైండ్ నెస్ దగ్గర వస్తువులను వాటికి ఏర్పాటు చేసిన సెల్ఫ్ లలో ఉంచాలని, తద్వారా అవసరమైన



వారు వాటిని సులభంగా కను గొనవచ్చు అని అన్నారు. వాల్ ఆఫ్ కైండ్ నెస్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వస్తువులను నేలపై విసిరేయ డం, వదిలేయడం వంటివి చేయవద్దని అన్నారు. దయచేసి మీకు అవసరమైనది తీసుకోండి అని, అవసరం లేనిది వదిలేయండి అనే నినాదంతో వాల్ ఆఫ్ కైండ్ నెస్ పని చేస్తుందని అన్నారు. దయ యొక్క గోడ వద్ద ఉన్న వస్తువులను ఎవరైనా వారి అవసరం మేరకు తీసుకొని వెళ్ళవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఒ దీక్షా రైనా, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నెల్లూరి

**ఖమ్మం మార్చి20, ప్రభాత వార్త:**

భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నెల్లూరి కోటేశ్వరరావును ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూసంపూడి రవీందర్ గురువారం కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానం చేసి, పార్టీ పటిష్ఠత కోసం కలిసికట్టుగా కృషి చేయాలని ఆకాంక్షి ంచారు. ఖమ్మం జిల్లా రాజకీయాల్లో నెల్లూరి కోటేశ్వరరావు ఓ వినయశీల నాయకుడిగా పేరుపొందారు. పార్టీ శ్రేణులను సమగ్రంగా సమన్వయపరచే శక్తి కలిగిన నేతగా ఆయన రాణిస్తున్న సంగతి తెలిసిందే. గతంలోనే ఆయన పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి, భాజపా విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ముందుండారు. ఇప్పుడు అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, జిల్లాలో పార్టీని మరింత బలపడేలా తీర్చిదిద్దేందుకు నెల్లూరి ఉత్సాహంగా పనిచేయాలని కూసంపూడి సూచించారు. కూసంపూడి రవీందర్



మాట్లాడుతూ, "భారతీయ జనతా పార్టీని జిల్లాలో మరింత విస్తరించేందుకు, ప్రతి గ్రామానికి చేరువ చేసే బాధ్యత ఇప్పుడు నెల్లూరిగారిదే. పార్టీ శ్రేణులను సంఘటితం చేసి, ప్రజలకు మోదీ పాలనలో వచ్చిన లబ్ధులను వివరించేలా కార్యాచరణ రూపొందించాలి" అని సూచించారు. "పార్టీని నలుదిశలా అభివృద్ధి చేయడానికి నాయకత్వం అత్యంత కీలకం. నాయకుడిగా నెల్లూరి జిల్లాలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లగల సత్తా కలవారు. కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేస్తే ఖమ్మంలో భాజపా మరింత బలపడే అవకాశం ఉంది" అని కూసంపూడి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా తరలివచ్చింది నాయకులు కార్యకర్తలు




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్**

## కటకటాల్లో ఇండ్ల స్థలాల మోసగాళ్లు

**అరెస్టు రిమాండ్‌కు తరలింపు**

**క్రైమ్ ఖమ్మం మార్చి 20 ప్రభాతవార్త**

ఖమ్మం నగరంలో అమాయక ప్రజలను మోసగిస్తూనే ఉన్నారు, తెలిసి చేసినా తెలియక చేసినా తప్పు తప్పే, ఇందుకు విరుద్ధంగా మోసగాళ్ల కేటుగాళ్ల కంత్రి గాళ్ల ఉన్నదీ లేనిదిగా సృష్టించి పోలీసులకు చిక్కారు, ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సెంట్రల్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కాబడిన ఇద్దరు వ్యక్తులను గురువారం అరెస్ట్ చేసినట్లు రఘునాధపాలెం ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు, దీనికి సంబంధిం చిన సారాంశ వివరాలు ఇలా ఉన్నాయి, ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేటకు చెందిన మానుకొండ శ్రీనివాస్ అను అతను పోలేపల్లి గ్రామ కు చెందిన వెలుతురు శ్రీనివాస్ అనే వ్యక్తికి రఘునాధపాలెం రెవిన్యూ గ్రామంలో లేని ఇళ్ల స్థలాన్ని ఉన్నట్లుగా చూపించాడు, ఖమ్మం పాకబండ బజార్ బోనకల్ ఎక్స్ రోడ్డు ప్రాంతానికి చెందిన కాకమని రామారావు అను అతనికి 200 గజాల ఇళ్ల స్థలం ప్లాటును మోసపూరితంగా విక్రయించాడు, ఈ ఫ్లాట్ కు రూపు 18 లక్షల రూపాయలు తీసుకొని ఉద్దేశపూర్వకంగా మోసగించారు, అదేవిధంగా మానకొండ శ్రీనివాస్ మరో ముగ్గురుని ఖమ్మంలో ఎవరికో చెందిన ఇళ్ల స్థలాన్ని తనదిగా చూపించుకొని వారి వద్ద నుండి డబ్బులు తీసుకొని మోసం చేయబడినందున వారిని న్యాయస్థానంలో హాజరు పరచడంతో న్యాయమూర్తి రిమాండ్ కు తరలించారు,

## చెల్లని చెక్కు కేసులో 6 నెలల జైలు శిక్ష

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త**

ఖమ్మం పట్టణం చావా రామయ్య నగర్ ప్రాంతానికి చెందిన చెల్లని చెక్కు కేసు లో నిందితుడైన ఎం. డి యహియా ఖాన్ అబ్దుల్ (45) 6 నెలలు శిక్షతో పాటు పిర్యాది కి 7 లక్షలు రూపాయలను నష్టపరిహారం క్రింద పిర్యాదికి చెల్లించాలని ఖమ్మం మొదటి అధనపు ప్రధమ శ్రేణి కోర్టు న్యాయాధికారి బెక్కమ్ రజని గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఖమ్మం పట్టణం, బాలపేట కు చెందిన పిర్యాది వడ్లమూడి నాగేశ్వరరావు వద్ద నిందితుడు తన కుటుంబ అవసరాలనిమిత్తం 362018 ను 4 లక్షలయాభై వేల రుపాయలను అప్పుగా తీసుకొని పిర్యాదికి ప్రాంసరి నోట్ రాసి ఇచ్చినాడు. పిర్యాది తన ఋణంశ తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయగా నిందితుడు 1412 2020 న 7 లక్షల కు చెక్కు ను జారి చేసినాడు. అట్టి చెక్కు ను పిర్యాది తన బ్యాంక్ ఖాతా లో జమ చేయగా, నిందితుని ఖాతా లో సరిపడ నగదు లేకపోవడంతో తిరస్కరణకు గురిఅయినది. పిర్యాది తన న్యాయవాది అయిన కె. రాజశ్వర రావు ద్వారా లీగల్ నోటీస్ జారి చేసి కోర్టు లో నిందితుని పై ప్రైవేటు కేసు దాఖలు చేసినారు. అట్టి కేసును విచారించిన న్యాయాదికారి నిందితుని పై నేరం ఋజువు కావడంతో పై విధంగా శిక్ష విధిస్తూ తీర్పు చేప్పారు.

## 27న బార్ అసోసియేషన్ ఎన్నికలు

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త**

ఈనెల 27వ తేదీన జరగనున్న ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల గడువు నేటితో ముగిసింది అధ్యక్ష స్థానానికి గాను ముగ్గురు అభ్యర్థులు తొండపు వెంకటేశ్వరరావు, సుగ్గల వెంకటేశ్వర్ గుప్తా, విజయ రాఘవ . ప్రధాన కార్యదర్శి కి తెల్లాకుల రమేష్ బాబు, గద్దెల దిలీప్ కుమార్, ఉపాధ్యక్ష పదవికి విజయశాంత, ఎస్కే జానీ మియా, రవి ప్రసాద్. సంయుక్త కార్యదర్శి కి మేకల నవీన్, క్రీడా కార్యదర్శి పదవికి రాందాస్ నాయక్, కే వి. వి లక్షి ్మ, గ్రంథాలయ కార్యదర్శి పదవికి డి. కళ్యాణి, ఎస్ రాంబాబు. ట్రెజరర్ పదవికి పి నరసింహారావు, మహిళా ప్రతినిధి పి. ఇందిర లు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల పరిశీలన అనంతరం తుది అభ్యర్థుల జాబితా విడుదల చేస్తామని ఎన్నికల అధికారి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ ఎన్నికల్లో 815 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. జాయింట్ సెక్రెటరీ, ట్రెజరర్, మహిళా ప్రతినిధి ఒక్కొక్కటే నామినేషన్ రావడంతో వారిని ఏకగ్రీవంగా ప్రకటించే అవకాశం ఉంది.

# ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు

- ఇచ్చిన హామీలు అమలు
- మణుగూరులో రూ.65లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి20 ః





ప్రతి పేద కుటుంబానికి రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం ముత్యాలమ్మ నగర్, సంతోష్‌నగర్ గ్రామాల్లో రూ.50లక్షల వ్యయంతో నిర్మించనున్న 9 బీటీరోడ్లకు శంకుస్థాపనలుచేసి నూతనంగా ముత్యాలమ్మనగర్ గ్రామంలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడి కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తుందన్నారు. నిరుపేదల పక్షాన కాంగ్రెస్‌ప్రభుత్వం ఉంటుందని అన్నారు. ప్రతిగ్రామంలో అంతర్గతరోడ్లను అద్దంలా తయారుచేస్తానని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పినపాక నియోజకవర్గంలోని ప్రతిగ్రామంలో అమలువరుస్తానని అన్నారు. ప్రజలకు ఏసమస్య వచ్చినా తక్షణమే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజాసమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిగడపకు చేరేలా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వం 10సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని అయినప్పటికీ కాంగ్రెస్‌ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ వి. రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఎంఈవో స్వర్ణజ్యోతి, సీడీపీవో జయలక్ష్మీ, ఐటీడీఏ డీఈ మధుకర్, ఏఈ ఐవీఎన్.ప్రసాద్, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు సౌజన్య, శివసైదులు, తరుణ్‌రెడ్డి, కూచినూడి బాబు తదితరులు పాల్గొన్నారు.

# మాలలకు సరైన న్యాయం చేయాలి

- కాంగ్రెస్‌కు తగినబుద్ధి చెబుతాం
- మాలమహానాడు మణుగూరు మండల అధ్యక్షులు వేర్పుల నరేష్
- ఎస్సీవర్గీకరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి20 ః



ఎస్సీ వర్గీకరణ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం మాలలను పూర్తిగా అణచివేయాలని చూస్తుందని మార్చి 18 అంబేద్కర్‌వాదులకు చీకటిరోజు అని, మాలలకు సరైన న్యాయం చేయాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో కాంగ్రెస్‌కు తగినబుద్ధి చెబుతామని మాలమహానాడు మణుగూరు మండల అధ్యక్షులు వేర్పుల నరేష్ అన్నారు. మణుగూరు పట్టణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం మాలమహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తప్పుల తడకగా ఉన్న షమీమ్ అక్తర్ కమీషన్ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా ఎస్సీవర్గీకరణ చేసి దళితులను విభజించి రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాలను రాజ్యాంగ విరుద్ధంగా మాలలకు దక్కకుండా చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి మాలలు సరైన సమయంలో సరైన బుద్ధి చెబుతారని అన్నారు. 2011 జనాభా లెక్కలు తీసుకోవడంతో మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం పునరాలోచన చేసి 18శాతం రిజర్వేషన్‌ను ఎస్సీలకు పెంచాలని, రూ.100కోట్లతో ఎస్సీ కార్పోరేషన్ ఏర్పాటుచేసిన మాలలకు సరైన న్యాయం చేయాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు మండల ప్రధాన కార్యదర్శి బూర్గుల సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు దాసరి వెంకట్, వేర్పుల సురేష్, ఉపాధ్యక్షులు బూర్గుల సంజీవరావు, ములక నరేష్, సహాయకార్యదర్శులు వేమూరి రవి, పప్పుల ప్రసాద్, చెలికాని రామకృష్ణ, దాసరి సంపత్, కట్టా నర్సింహారావు, జగ్గన్న, కర్నె రాములు, గారె బుచ్చి రాములు, బూర్గుల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకం

- ఏఐటీయూసీ అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి20 ః



12సంవత్సరాల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం టీబీజీకేఎస్ యూనియన్ సింగరేణి సంస్థ అభివృద్ధికి కొత్త మైన్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోకపోవడం వలన సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా ఉందని ఏఐటీయూసీ రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీ వద్ద నిర్వహించిన ఫిట్‌మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. రానున్న పదేళ్లలో ప్రస్తుతం ఉన్న బొగ్గు బావుల జీవితకాలం ముగిసిపోనుందన్నారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికుల భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకమయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. కొత్తగూడెం ఏరియాలోని పీకేఓసీ, ఇల్లందు ఏరియాలో జేకేఓసీల్లో ఓబీతోపాటు బొగ్గు తీయడానికి ప్రైవేటు కంపెనీలకు అప్పగించడానికి టెండర్లు పిలిచారని ఏఐటీయూసీ ఈ టెండర్లను పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. సింగరేణి ఓసీల్లో బొగ్గు తీసే ప్రక్రియ కార్మికులతోనే జరగాలన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల హక్కుల పరిరక్షణ కొరకు నిరంతరం పోరాడేది ఎర్రజెండా యూనియన్ ఏఐటీయూసీ అన్నారు. కొత్తగూడెం, సత్తుపల్లిలోని రెండు బొగ్గుబ్లాకులు సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేశారు. కొత్తబావులను ఏర్పాటుచేయాలని కోరుతూ ఇప్పటికే రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీసీఎం మల్లుభట్టి విక్రమార్కలను ఏఐటీయూసీ నాయకత్వం కలవడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన బకాయిలు రూ.33000కోట్లు వెంటనే చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, వైస్‌ప్రెసిడెంట్ ఎంవీ రామనర్సయ్య, మేకల ఈశ్వర్‌రావు, జి.పుల్లారావు, ఆవుల నాగరాజు, గోలి గంగాధర్‌రావు, శనిగారపు కుమారస్వామి, రాజశేకర్, సందీప్, మిట్టపల్లి వెంకటేశ్వర్లు, ఉడతా శివకృష్ణ, నాగభూషణం, కార్తీక్, విజయ్, అక్బర్‌అలీ, గౌస్‌పాషా, షేక్ అలీ తదితరులు పాల్గొన్నారు.




# 10 పరీక్షలకు సర్వం సిద్ధం

- తాసిల్దార్ అద్దంకి నరేష్

పినపాక ప్రభాతవార్త:



నేటి నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల తాసిల్దార్ అద్దంకి నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలను గురువారం సందర్శించిన ఆయన స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు.పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాని అధికారులను ఆదేశించారు.మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, ఐలాపురంలో గల ఎజీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల సమీపంలో గల జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని నిర్వాహకులకు సూచించారు.పోలీస్ అధికారులు పరీక్షల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తారన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ,163 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.పరీక్ష గదులకువిద్యార్థుల పదవ తరగతి పరీక్షలకు భద్రతా చర్యలను ఏర్పాటు చేసినట్లు,పరీక్ష కేంద్రం కు ఉదయం 8.30 గంటల వరకు విద్యార్థులు చేరుకోవాలన్నారు.అదేవిధంగా విద్యార్థులు ఏటువంటి ఆందోళనకు గురికాకుండా ప్రశ్నాపత్రం ఇవ్వగానే అన్ని ప్రశ్నలు ముందుగా చదువుకోవాలని, తరువాత సులభంగా ఉన్న ప్రశ్నలకు జవాబులు రాయాలని సూచనలు చేశారు. పరీక్ష కేంద్రలలో సి సి కెమెరాలను ఏర్పాటు చేశారని విద్యుత్, ఫ్యాన్లు,తాగునీరు, వైద్యం,ఫర్నిచర్ లాంటి సౌకర్యాలు కల్పించామని ఆయన తెలిపారు.విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గణపతి, సర్వేయర్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి20 :



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా గురువారం మణుగూరు మండలంలోని లబ్ధిదారులకు రూ.11,38,000లక్షల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, సాంభ, బర్ల శ్వేతన్, గాండ్ల సురేష్, జి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పరీక్షలు

**-మణుగూరులో5 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు**

**- పరీక్షలకు హాజరు కానున్న 856 మంది విద్యార్థులు**

**- మణుగూరు ఎంఈవో స్వర్ణజ్యోతి**



మణుగూరు, ప్రభాతవార్త,మార్చి20:

నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు జరగనున్నాయి. మణుగూరు మండల కేంద్రంలో 5 పరీక్ష కేంద్రాల్లో 856 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. ఇందు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి సిద్ధం చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి స్వర్ణజ్యోతి తెలిపారు.

ఆమె గురువారం తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. మణుగూరు కో-ఎడ్యూకేషన్ హైస్కూల్-180 మంది, ఎక్స్‌లెంట్ స్టార్ హైస్కూల్156 మంది, సింగరేణి హైస్కూల్‌లో 180 మంది,, శ్రీ సత్యభాస్కర్ హైస్కూల్ 170 మంది, శ్రీచైతన్య హైస్కూళ్లలో 170 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్ష కేంద్రాల్లో 70 మంది సిబ్బంది పరీక్షలు పర్యవేక్షించనున్నారు. ప్రతి కేంద్రంలో సీఎస్, డీవోతోపాటు ఇన్విజిలెటర్లు, క్లర్క్, అంటెండర్లు ఉంటారు. విద్యార్థులకు ఉదయం9:30 నుండి 12:30 వరకు పరీక్షలు జరుగుతాయని విద్యార్థులు 8:30 గంటలకు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, అన్ని పరీక్ష కేంద్రాల వద్ద వసతులను పరిశీలించినట్లు, సీసీ కెమోరాలు, ఫర్నీచర్, రూమ్స్‌లో ఫ్యాన్లు ఉన్నాయని, మంచి నీరుతో పాటు తాగునీటి సౌకర్యలు ఉన్నాయని ఆమె తెలిపారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి20 :



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు మండలానికి చెందిన కళ్యాణలక్ష్మి లబ్ధిదారులు 39 మందికి రూ.39,04,524 విలువగల నగదుచెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ వి. రాఘవరెడ్డి, ఎంపీడీవో టి. శ్రీనివాసనావు, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 22న ఆయుర్వేద వైద్యశిబిరం

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**



మణుగూరు, ప్రభాతవార్త, మార్చి20 :

ఈ నెల 22న సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని సీఈఆర్‌క్లబ్ నందు ఉచిత ఆయుర్వేధ వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ మాతారిసెర్చ్‌షాప్ ఆయుర్వేధ వైద్యశాల సీనియర్ వైద్యులు డాక్టర్ విశ్వనాథ మహర్షి సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఈ వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేయడం జరుగుతుందని, ఏరియాలోని సింగరేణీయులు, వారి కుటుంబసభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.


## మణుగూరుఏరియా బీసీ లైజనింగ్ ఆఫీసర్‌ను కలిసిన టీబీజీకేఎస్ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి20 :



సింగరేణి సంస్థ మణుగూరుఏరియా బీసీ లైజనింగ్ ఆఫీసర్ పి.వీరభద్రరావును గురువారం ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బ్రాంచి కమిటీ నాయకులు కలిశారు. నూతనంగా నియమితులైన వీరభద్రరావుకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కూనంనేనిని కలిసిన ఐఎఫ్‌టీయూ నాయకులు



మణుగూరు, ప్రభాతవార్త, మార్చి20 :

సీపీఐ శాసనసభాపక్షనేత, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును మణుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ నాయకులు ఎస్డీ నాసర్‌పాషా గురువారం హైదరాబాద్‌లో కలిశారు. మణుగూరు ఏరియా మనుగడ, భూనిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ, కాంట్రాక్టు కార్మికులకు వేతనాల పెంపు, ఆదివాసీ పల్లెలకు మౌళిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం స్పందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌ను కూడా కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## వర్గీకరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

ఇల్లందు టౌన్, మార్చి 20, ప్రభాతవార్త:



రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ బిల్లును ఉపసంహరించుకోవాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్లా రమణమూర్తి డిమాండ్ చేశారు. పట్టణంలోని గోవింద్ సెంటర్ వద్దనున్న పెన్షనర్స్ భవన్లో గురువారం జరిగిన ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్లను పూర్తిగా ఎత్తివేయడం కోసమే ఈ వర్గీకరణ బిల్లును తీసుకొచ్చారని ఆరోపించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వర్గీకరణ బిల్లు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధంగా ఉందన్నారు. వర్గీకరణ బిల్లును రద్దు చేసే వరకు మాలలు మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇల్లందు పట్టణ కమిటీ ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వేమూరి సాల్మన్ రాజు, ఉపాధ్యక్షులుగా మలిపెద్ది కమలాకర్, సెక్రెటరీగా అబ్బూరి సునీల్, జాయింట్ సెక్రటరీగా మంద శ్యామ్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు కాలెపుల్లయ్య, గణపతి, రమేష్, దివ్య, జయ, ప్రవీణ్, బిక్షపతి, దాసు ఉన్నారు.

## ఘనంగా టాను నాయక్ వర్ధంతి

ఇల్లందు టౌన్, మార్చి 20, ప్రభాతవార్త:



నిజాం నిరంకుశ పాలన కు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, దివంగత జాటోత్ టాను నాయక్ 77వ, వర్ధంతిని గురువారం మండలంలోని ఒడ్డుగూడెంలో ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ నాయక్ సేన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సురేష్, రమేష్, మోహన్, అశోక్, బాలు, నరేష్, మీరు, బాబులాల్, బిచ్చు తదితరులు ఉన్నారు.

## ఖాజాగౌస్ కు సన్మానం

ఇల్లందు అర్బన్, మార్చి 20, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం కిసాన్ ఖేత్ నేషనల్ కో ఆర్డినేటర్ గా నియమితులైన ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ ను గురువారం పట్టణంలోని 6, 19 వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లందు నుంచి ఖాజా గౌస్ మోహినుద్దీన్ ఏఐసిసి అనుబంధ కిసాన్ ఖేత్ నేషనల్ కో ఆర్డినేటర్ గా నియమితులవ్వడం సంతోషకరమన్నారు. ఖాజా గౌస్ మోహినుద్దీన్ కు రానున్న రోజుల్లో పార్టీలో మరెన్నో ఉన్నత పదవులు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం మాజీ కౌన్సిలర్లు కమల్ కుమార్ కోరి, బాధవత్ సరోజ, నాయకులు చిన్న శ్రీనివాస్, చెరుకుమల్ల శంకర్, బాదావత్ రాంజీ, ఠాగూర్ రాజేందర్ సింగ్, హరిగోపాల శర్మ, సైదులు, నందు ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**దమ్మపేట, మార్చి 20 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటనిలబెట్టుకుందని, బిసిలు, దళితుల అభ్యున్నతికి రేవంత్ సర్కార్ ఎంతో కృషిచేస్తుందని పట్వారిగూడెం గ్రామశాఖ అధ్యక్షులు బొల్లికొండ నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పట్వారిగూడెంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాల మేరకు ముఖ్య అతిథులు ఎఎంసి చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, ఉద్యమ నాయకులు ముళ్లపూడి వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రియతమ నాయకుడు రాహుల్‌గాంధీ కలలను సాకారం చేస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో బిసి, దళిత బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందన్నారు. ఈక్రమంలో బిసిలకు అవకాశం కల్పిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 42శతం రిజర్వేషన్ కల్పించి బిల్లును చట్టసభల్లో ఆమోదంతో



బడుగు బలహీన వర్గాలకు న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని నిరూపితమైందని అన్నారు. చారిత్రాత్మక బిసి బిల్లును ప్రవేశపెడుతున్న కాంగ్రెస్‌తో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కలిసిరాకపోతే బిసి సామాజిక వర్గం ఆ పార్టీలను ఎన్నటికీ క్షమించదన్నారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పెద్దపీట వేస్తుందని చెప్పడానికి బిసి రిజర్వేషన్ పెంపుతో పాటు ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొర్స సాగర్, కురం అర్జునరావు, రెడ్డిమల్ల చిట్టి నాయన, యుగంధర్, ప్రశాంత్, నజీర్, నాగేంద్రబాబు, పవన్, శ్రీరాములు, వీరభద్రం, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.




## చిలకలగండి జాతర కరపత్రం ఆవిష్కరించిన ఎమ్మెల్యే

### - ఎమ్మెల్యేను జాతర వేడుకలకు ఆహ్వానించిన కమిటి సభ్యులు



**అశ్వారావుపేట రూరల్, మార్చి 20 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆవిష్కరించారు. గురువారం ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యే జారెను కలుసుకొని జాతర వేడుకలకు రావల్సిందిగా ఎమ్మెల్యే దంపతులను ఆహ్వానించారు. ఐదు రోజుల పాటు ఎంతో అంగరంగవైభవంగా తిరునాళ్లు జరుగుతాయని ఆలయ కమిటి తెలిపింది. ఈ కార్యక్రమంలో ఆయ కమిటి చైర్మన్ నరాల శ్రీనివాస్‌రావు, సభ్యులు నల్లపు నర్సింహారావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లపు లక్ష్మణ్‌కుమార్, నారం జగదీశ్వరావు, కోవాసి హరిబాబు, జుక్కుల జగదీశ్వరావు, వేల్పుల నాగ మహేశ్వరావు, కుర్రం దుర్గారావు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు

**దమ్మపేట, మార్చి 20 ప్రభాతవార్త:**




మండల పరిధిలోని పార్కెలగండి గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి తృతీయ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఆలయంలో బొడ్రాయి, అమ్మవారికి విశేషమైన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కాక శివశంకర్ ప్రసాద్, గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు అశ్వారావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కాట్రం స్వామిదొర వార్షికోత్సవ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కట్టం ఎర్రప్ప, వలీపాషా, కీసరి రమేష్, పద్దం అశోక్, కోంద్రు రంగా, కుంజా దావీద్, కారం నాగేంద్రబాబు, కారం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఏకాగ్రతతో పరీక్షలు మంచిగా వ్రాయాలి

### -ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**దమ్మపేట, మార్చి 20 ప్రభాతవార్త:**



నేటి నుండి ప్రారంభం కాబడే 10వ తరగతి పరీక్షలకు సిద్ధపడుతున్న విద్యార్థిని, విద్యార్థులకు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆల్‌దిబెస్ట్ తెలిపారు. గురువారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ ఏకాగ్రతతో చదివి పరీక్షలు మంచిగా వ్రాయాలని, కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మీ పాఠశాలకు, మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులందరూ సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాని, ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాసి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. సకాలంలో విద్యార్థులను పరీక్ష సెంటర్‌లకు దింపాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రానికి 30 నిమిషాల ముందుగా చేరుకొని పరీక్ష రాయడానికి కావల్సిన సామగ్రి హాల్ టికెట్, పెన్నులు, పెన్సిల్, స్కేల్, రబ్బర్ తదితర సామగ్రి అందుబాటులో ఉంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

## విద్యా నిధి పథకానికి దరఖాస్తు చేసుకోండి

**అశ్వారావుపేట అర్బన్, మార్చి 20 ప్రభాతవార్త:**

2024-25 విద్యా సంవత్సరంలో విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఓవర్సీస్ విద్య నిధి ద్వారా అర్హులైన ఎస్సీ విద్యార్థులకు ఆర్థిక సహాయంను సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి డి అనసూర్య పేర్కొన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా యుఎస్ఎ, కెనడా, జెర్మనీ, ఫ్రాన్స్, యుకె, సింగపూర్, జపాన్, సౌత్ కొరియా, ఆస్ట్రేలియా, నూ ్యజిల్యాండ్ దేశాలకు వెళ్ళవచ్చని తెలిపారు. ఇందుకు గాను అర్హతలు కుటుంబ వార్షిక ఆదాయం రూ.5లక్షలు మించరాదని, కుటుంబంలో ఒకరికి మాత్రమే ఈ పథకం కింద అర్హులని, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కొరకు, పిహెచ్‌డి కొరకు 60శాతం ఉత్తీర్ణత సాధించి ఉండాలని, విదేశాలలో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుండి అడ్మిషన్ పొంది ఉండాలని, విద్యార్థులు తగిన పాస్‌పోర్ట్ పొంది ఉండాలని, 35సంవత్సరాల లోపు వారే అర్హులని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో మే 19వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఆన్‌లైన్‌లో చేసుకున్న దరఖాస్తులు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం

**దమ్మపేట, మార్చి 20 ప్రభాతవార్త:**

పది పరీక్షకు దమ్మపేట మండలంలో ఐదు కేంద్రాలలో 860 మంది విద్యార్థిని, విద్యార్థులు శుక్రవారం నుండి జరిగే పరీక్షలు వ్రాసేందుకు సిద్ధమౌతున్నారు. దీంతో అధికారులు పోలీస్, రెవెన్యూ శాఖల సహకారంతో ఆయా పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలియజేస్తున్నారు. దమ్మపేట మండలంలో మండల కేంద్రం దమ్మపేటతో పాటు మందలపల్లి సాంఘిక సంక్షేమ పాఠశాల, అంకంపాలెం ఆశ్రమ పాఠశాల, గొల్లగూడెం ఆశ్రమ పాఠశాల, నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దమ్మపేట జిల్లా పరిషత్ పాఠశాల పరీక్షా కేంద్రాలకు ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలో మొత్తం ప్రత్యేక సిబ్బంది ఐదు కేంద్రాలకు గాను 75 మంది సిబ్బందిని నియమిస్తున్నట్లు తెలిసింది. పరీక్షా కేంద్రాలకు విద్యార్థిని, విద్యార్థులు అరగంట సమయం ముందు హాజరు కావల్సిందిగా విద్యాశాఖ అధికారులు తెలియజేస్తున్నారు. పరీక్షలు వ్రాసే విద్యార్థిని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా మంచినీటి వసతితో పాటు చిన్న, చిన్న ప్రాథమిక చికిత్సలకు సంబంధించిన సామగ్రిని సైతం అందుబాటులో ఉంచే విధంగా చర్యలు చేపట్టామని అధికారులు తెలిపారు.

## ఇంటర్ విద్యార్థుల ఇంటిబాట


### - ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియెట్ పరీక్షలు

**అశ్వారావుపేట రూరల్, మార్చి 20 ప్రభాతవార్త:**

ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం, ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారంతో ముగిశాయి. దీంతో పరీక్షా కేంద్రం నుండి బయటకు రాగానే విద్యార్థిని, విద్యార్థులు కేరింతలు కొట్టారు. స్నేహితుల నుండి వీడ్కోలు తీసుకుంటూ త్వరలోనే మళ్ళీ కలుద్దామని ఇంటిబాట పట్టారు. స్థానిక మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థులు పరీక్ష ముగిసి విద్యార్థులు హాస్టల్స్‌కు వచ్చేలోగా తల్లిదండ్రులు సిద్ధంగా ఉండటంతో లగేజీలతో ఇళ్ళకు బయలుదేరారు. ఇదిలా ఉండగా మండల కేంద్రం అశ్వారావుపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, వికెడివిఎస్ రాజు జూనియర్ కళాశాల, ముస్లిం మైనార్టీ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలలో ఈనెల 5వ తేదీన ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాగా గురువారం నాటికి ప్రశాంతంగా ముగిసాయి.

## నాగుపల్లిలో కార్డన్ సర్చ్

**దమ్మపేట, మార్చి 20 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో పోలీస్ కార్డన్ సర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 50 మంది పోలీస్‌లు నాగుపల్లి మెట్టమీద గురువారం తెల్లవారుజామున ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పరిశీలించారు. ఈ తనిఖీల్లో సరైన కాగితేలు లేని దాదాపు 50 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఉంటే వారి యొక్క పూర్తి వివరాలను ఆరా తీశారు. ఈ క్రమంలో దమ్మపేట, అశ్వారావుపేట ఎస్ఐలు సాయికిషోర్‌రెడ్డి, యయాతి రాజులు గ్రామస్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం స్వాధీనం చేసుకున్న వాహనాలను ట్రాక్టర్ల ద్వారా దమ్మపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే సదరు వాహనాలు ఓ వ్యక్తి తాకట్టు పెట్టుకున్నట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ ఈటెల రాజేందర్ ను ఘనంగా సన్మానించిన డాక్టర్ భట్టు నాగేశ్వరరావు

- అనతి కాలంలోనే ఈటెలకు బిజెపి రాష్ట్ర పార్టీ పగ్గాలు
- అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందుతున్న నేత ఈటెల

**కామేపల్లి, మార్చి 20 ప్రభాతవార్త :**

మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను భారత ప్రభుత్వ టెలిక మ్యూనికేషన్ హైదరాబాద్ అడ్వైజరి కమిటీ సభ్యులు, భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ భట్టు నాగేశ్వరరావు గురువారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈటెల రాజేందర్ కు పూల బొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భట్టు నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటు లో ఉండే ప్రజా నాయకులు ఇలాంటి పు ట్టినరోజు పండుగలు మరెన్నో జరుపుకోవాలని, భగవంతుడు వారికి ఆయురారోగ్యా లతో ఎప్పటికీ చిరునవ్వుతో చిరకాలం వర్ధిల్లేలా వారి ప్రయాణాన్ని కొనసాగించేలా చూడాలని ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందే దిశగా పయణిస్తున్న శుభ సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా రానున్న ఎన్నికలలో కాషాయపు జెండాను ఎగరవేసే విధంగా తెలంగాణ రథసారధిగా అతి త్వరలో పదవి



బాధ్యతలు స్వీకరించాలని కోరారు. రాష్ట్రంలో హరిజన, గిరిజన బహుజను లందరికి సమ న్యాయం చేకూర్చేలా ఈటల రాజేందర్ నాయకత్వంలో వారి అడుగు జాడల్లో మాకు కూడా ప్రజా సేవ చేసే భాగ్యం ఆ కలియుగ వెంకటేశ్వర స్వామి కల్పించాలని కోరారు. అక్కడ ఆ న్నారేద్రుని పాలనలో ఇక్కడ ఈ రాజేంద్రు ని నాయకత్వం లో దేశ ప్రజలు, రాష్ట్ర ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే దిశగా భగవంతుడు వారికి మంచి శక్తిని వ్వాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ప్రజ లకు మరిన్ని సేవలు చేసే భాగ్యం కల్పించాలని వేడుకున్నట్లు డాక్టర్ బట్టు నాగేశ్వరరావు ఈ సందర్భంగా తెలిపారు.

## మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తి ఆదర్శం

**కారేపల్లి మార్చి 20 ప్రభాతవార్త :**



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తి ప్రతి మహిళకు ఆదర్శమని ఐద్వా మండల నాయకురాలు కేసగాని నీలిమ అన్నారు. గురువారం కారేపల్లి మండలం గాంధీనగర్ లో ఐద్వా ఆధ్వర్యంలో వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం 3 వర్ధంతి సభ ఈసం లక్ష్మి అధ్యక్షతన జరిగింది. మల్లీ స్వరాజ్యం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేసగాని నీలిమ మాట్లాడుతూ తెలంగాణలో భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన సాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం వీరోచితంగా పోరాడి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందన్నారు. నేటికీ సమాజంలో మహిళలు వివక్షకు గురవుతున్నారని, మహిళా చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మహిళలకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని మహిళలకు అన్ని రంగాలలో ఆర్థిక చేయుత ఇవ్వాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. మల్లు స్వరాజ్యం పోరాటాలను ఆదర్శంగా తీసుకోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు కు ఉద్యమించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు కె.జ్యోతి, ఎస్.నాగమణి, కె.పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల చిత్రపటాలకు నివాళులు

- బాధిత కుటుంబాలకు డిసిసి అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ పరామర్శ

**కామేపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గా ప్రసాద్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి మృతి పట్ల తీవ్ర సంతాపా న్ని కుటుంబాలకు ప్రగాఢ సా నుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ బాబు, మద్దినేని స్వర్ణ కుమారి , మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి , మాజి ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, మందడపు మనోహర్ , తోటకూరి శివయ్య, సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బి.అనురాధ, జన్నారపు లింగయ్య, అంబడిపూడి శ్రీనివాస్, సందీప్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, నాగండ్ల జగ్గయ్య తదితర పాల్గొన్నారు.

## భగత్ సింగ్ రాజగురు, సుఖదేవ్లల స్ఫూర్తితో పోరాడుదాం..

**కారేపల్లి మార్చి 20 ప్రభాతవార్త :**



దేశం కోసం నవ్వుతూ ఉరి కంభం ఎక్కిన కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి సభలు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల్లో, గ్రామాల్లో, పట్టణాల్లో విస్తృతంగా జరపాలని పి.వై.ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.వి రాకేష్ పి.డి.ఎస్.యు జిల్లా జిల్లా స్టాలిన్ లు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ వర్ధంతి సభల పోస్టర్ లను గురువారం మండల కేంద్రమైన కారేపల్లి లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం తమ ప్రాణాలను చిరుప్రాయం లో అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల త్యాగాన్ని నేటి యువత స్ఫుర్తిగా తీసుకుని పోరాడాలన్నారు. దేశంలో ఉపాధి అవకాశాలు లేక, అమెరికా లాంటి దేశాలకు వెళ్తే, అక్రమ వలస దారులను ట్రంప్ ప్రభుత్వం మన దేశీయులను పట్టుకొని కాళ్లకు సంకెళ్లు వేసి యుద్ధ ఖైదీలను తీసుకువచ్చినట్లు తీసుకువచ్చినా, ప్రధాని మోడీ కనీసం ఖండించ లేదన్నారు. దేశ సంపదను అంతా కార్పొరేట్లకు అప్పనంగా అమ్ముతూ స్వదేశీ జపం చేస్తున్న ప్రధాని దేశభక్తికి వ్యతిరేకంగా యువత పోరాడాలని పిలుపునిచ్చారు. యువతకి కనీసం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించక పోవడం వలన, పక్క రాష్ట్రాలకు, పరాయి దేశాలకు సైతం వలస వెళ్లాల్సి వస్తుందన్నారు. మోడీ ప్రభుత్వంపై విద్యార్థి యువకులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోపిడిఎస్యు పి వై ఎల్ నాయకులు రాము వెంకటేష్ మహేష్ రాజు వంశీ లక్ష్మణ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు అమలు చేస్తున్న ప్రభుత్వం

**కారేపల్లి మార్చి 20 ప్రభాతవార్త :**



ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని కాంగ్రెస్ నేతలు అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ,రాజీవ్ యువ వికాసం, ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు గురువారం మండల పార్టీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేస్తుందని కొనియాడారు. ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వం మాత్రం ప్రజలకిచ్చిన అన్ని హామీలను దశలవారీగా అమలు చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీను, మైనారిటీ సెల్ అధ్యక్షుడు తాజుద్దీన్, బీసీ సెల్ అధ్యక్షుడు బోల్ల రమేష్, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, సురేందర్ మణియర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి టోనీ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్, గడ్డమీద రామారావు, హనీఫ్, అదేర్ల రాములు, హర్షనాయక్, కురసం సత్యనారాయణ, స్వామి, నాగరాజు, దేగల ఉపేందర్, కబీర్, తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## బీసీల రిజర్వేషన్ల పెంపు చట్టబద్ధత చేయడం చారిత్రాత్మకం..

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు
- జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు

**కారేపల్లి మార్చి 20 ప్రభాతవార్త :**



శాసనసభలోబీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు కు చట్టబద్ధత చేయడం చారిత్రాత్మకమని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు అన్నారు. కారేపల్లిలో గురువారం మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారి దేశ సర్వోన్నత న్యాయస్థానం తీర్పుని అనుసరించిఎస్సీ ఉప కులాలకు సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ కల్పిస్తూ చట్టబద్ధత చేసి వారి యొక్క దశాబ్దాల సుదీర్ఘ పోరాట కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. అలాగే బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం వారిని స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేసి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచి చట్టబద్ధత చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర అభినందనీయం అన్నారు. బీసీలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే చట్టబద్ధత కల్పించి వారి యొక్క రిజర్వేషన్ల కలలు సాకారం చేయాలనీ విజ్ఞప్తి చేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ జనరంజకంగా ఉందని బీసీ వర్గాలకు సముచిత న్యాయం కల్పించారన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మరిన్ని నిధులు కేటాయించడం పద్ద సంతోషం వ్యక్తం చేశారు అన్ని వర్గాల యువకులకు స్వయం ఉపాధి కల్పించే క్రమంలో రాజీవ్ యువ వికాసం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు గుగులోతు శ్రీను నాయక్ మాదారం మాజీ గ్రామ సర్పంచ్ అజ్మీర్ నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

- కామేపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య

**కామేపల్లి, మార్చి 20 ప్రభాతవార్త :**



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కులగణన చేపడతామని మాట ఇచ్చి కులగణనను విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించటం గొప్ప శుభ పరిణామం అని కామేపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు చల్ల మల్లయ్య గురువారం అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రు లు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కు చల్ల మల్లయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కామేపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులు ధర్నా

## - తక్షణమే పరిహారం అందజేసి ఆదుకోవాలి

## - దుగ్గి కృష్ణ డిమాండ్

కామేపల్లి,మార్చి 20 ప్రభాతవార్త :



సీతారామ ప్రాజెక్ట్ భూనిర్వాసితులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ కామేపల్లి తహసిల్దార్ కార్యాలయం ఎదు టగురువారం రైతులు ధర్నా నిర్వహించారు.ధర్నాలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ పాల్గొని ప్రసంగిస్తూ కామేపల్లి మండలంలో 2018లో 216 మంది రైతుల వద్ద నుండి 517 ఎకరాల భూమిని ప్రభుత్వం సీతారామ ప్రాజెక్ట్ కాలువల నిర్మాణానికి తీసుకుందని తెలిపారు.నాటి నుండి నేటి వరకు ఐదేళ్లు గడిచిన బాధిత రైతులకు నష్టపరిహారం అందించలేదని ఆరోపించారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి భూ బాధిత రైతులకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రం ను తహసిల్దార్ సిహెచ్.సుధాకర్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీతారామ ప్రాజెక్ట్ భూ నిర్వాసితులు, రైతులు ఆంగోత్ బాలాజీ,సింగం వెంకన్న, సకినాల శ్రీనివాసరావు, రాయల సత్యనారాయణ,గట్ల వీరయ్య,నాగయ్య,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, స్కేల్‌లను పంపిణీ చేసిన కొరివి నరేష్

కామేపల్లి, మార్చి 20 ప్రభాతవార్త :



కామేపల్లి మండలం ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదో తరగతి చదువుతూ పరీక్షలకు హాజరవుతున్న వి ద్యార్థులకు జాస్తిపల్లి గ్రామానికి చెందిన కొరివి నరేష్ ప్యాడ్లు, పెన్నులు, స్కేల్ లను గురువారం పంపిణీ చేశారు. నరేష్ తన తల్లిదండ్రులు కొరివి పెంటయ్య, పద్మ చేతుల మీదుగా విద్యార్థులకు వాటిని అందజేశారు.దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తు లు,ఉపాధ్యాయులు నరేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న ఎస్‌బిఐ మేనేజర్

ములకలపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:

ములకలపల్లి ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్ బి రాజేంద్ర నాయక్ రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్నారు. ములకలపల్లి మండలంలో ఎస్‌బిఐ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న రాజేంద్రనాయక్ ఉత్తమ బ్యాంకింగ్‌తోపాటు, ఎక్స్‌లెంట్ పర్‌పారె మ్‌న్స్‌కు గాను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఎస్‌బిఐ సిజిఎం చేతుల మీదుగా గురువారం రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను స్థానిక బ్రాంచ్ సిబ్బందితో పాటు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీ సమస్యలు పరిష్కరించండి...

## - ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శి క్రాంతి కుమార్

సత్తుపల్లి మార్చి 20 ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ , ఐ.ఎన్.టి.యు.సి బృందం సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని జే.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ ప్రాజెక్టు ఇంజనీర్ శ్రీనివాస రావులకు గురువారం వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సత్తుపల్లిలో ఉద్యోగుల కుటుంబాలు నివసించుటకు సింగరేణి యాజమాన్యం సుమారు మూడు సంవత్సరాల క్రితం సింగరేణి క్వార్టర్స్ నిర్మించినప్పటికీ సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు కూడా కాలనీలో మౌలిక సదుపాయాలు సరిగ్గా లేక ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు.సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యంలో 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిలో సింగరేణిలో ఎక్కడ లేని విధంగా సత్తుపల్లి నుండి సుమారు 13.5 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తున్నప్పటికీ మౌలిక వసతులు లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారని వారు తెలియజేశారు.ఉద్యోగుల సంక్షేమం విషయమై యాజమాన్యం చొరవ చూపాలని కోరారు. ముఖ్యంగా కాలనీలో ఉద్యోగులు వివిధ శుభకార్యాల నిర్వహణ కోసం కమ్యూనిటీ హాల్ వెంటనే నిర్మించాలని , కాలనీ కాంపౌండ్ వాల్ ప్లాస్టింగ్ చేపించి కలరింగ్ వేపించాలని , ఫిల్టర్ బెడ్ మరియు ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ లా చుట్టూ ఫెన్సింగ్ వేపించాలని , వాకింగ్ ట్రాక్ , కాలనీ కార్మిక వాడలలో లైటింగ్ , కాలనీ అటవీ ప్రాంతానికి దగ్గరలో ఉన్నందున కాలనీ ప్రహరీ చుట్టూ ఓవర్ హెడ్ లైటింగ్ , ఓపెన్ జిమ్ , సూపర్ బజార్ , కాలనీ నుండి ఉద్యోగులు డ్యూటీకి వెళ్లే మార్గంలో స్మశాన వాటిక ఉండడంవల్ల ఇబ్బంది పడుతున్నారని చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని , కాలనీ సత్తుపల్లి పట్టణానికి శివారులో ఉండటంవల్ల ఉద్యోగుల కుటుంబాల భద్రత నిమిత్తం సెక్యూరిటీ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ సానుకూలంగా స్పందించి తమ పై అధికారుల తో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామారావు ( ఫిట్ సెక్రెటరీ , జె.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) , బ్రాంచ్ నాయకులు కాసర్ల సమ్మయ్య , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటి ఐ.ఎన్.టి.యు.సి కమిటీ నాయకులు పొట్టి కిరణ్ , రషీద్ , మురళి , బాలకృష్ణ , షద్రక్ బాబు ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు అని తెలియజేశారు.

# ఫేక్ కాల్స్ నెంబర్లకుఫోన్ పేలు చేయకండి

## - మున్సిపల్ కమిషనర్ నరసింహ

సత్తుపల్లి మార్చి 20 ప్రభాతవార్త:



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ రకాల వ్యాపారాలు చేస్తున్న వ్యాపారస్తులకు మరియు గృహస్థులకు ఫేక్ ఫోన్ కాల్స్ తో కొందరు వ్యాపార లైసెన్సలకు గడు అయిపోయింది వెంటనే చెల్లించాలని దొంగ ఫోన్ నెంబర్లతో ఫోన్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నట్టు మా దృష్టికి వచ్చిందని అలాంటి ఫేక్ ఫోన్ నెంబర్స్ కి డబ్బులు కట్టి మోసపోవద్దని మున్సిపల్ కమిషనర్ కె నరసింహ వ్యాపారస్తులకి ప్రజలకు తెలియజేస్తున్నారు. వ్యాపారస్తులు గాని గృహస్తులు గాని లైసెన్సులు గడువు దాటిందని బెదిరింపు ఫోన్ కాల్స్ ద్వారా డబ్బులు కట్టండని ఈ దిగువ తెలిపిన ఫేక్ ఫోన్ నెంబర్ల ద్వారా గాని మరి ఏ నెంబర్ నుంచి గాని వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కమిషనర్ తెలియజేస్తున్నారు. పట్టణంలో ఈ దిగువ తెలిపిన ఫోన్ నెంబర్ల తో కొంతమంది దగ్గర ఫోన్ పేలు ద్వారా డబ్బులు కలెక్షన్ చేసినట్లు మా దృష్టికి వచ్చిందని ఇట్టి నెంబర్లను పత్రికల ద్వారా తెలియజేయడం జరుగుతుంది అవి 9911468329,7670906441,7989272438, నెంబర్లు ద్వారా ఫోన్లు వస్తే తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని కమిషనర్ నరసింహన్ తెలియజేస్తున్నారు. లైసెన్సులో డబ్బులు కట్టించుకోవాలంటే మున్సిపాలిటీ నుండి వార్డు ఆఫీసర్ మీ షాపుకు నేరుగా వచ్చి రసీదు ఇచ్చి డబ్బులు తీసుకుంటారని వ్యాపారస్తులు ప్రజలు గమనించాలని కమిషనర్ కోరుతున్నారు.




# కొత్తవ్యవసాయ మార్కెట్ బిల్డింగు మంజూరు చేయండి

## - మంత్రి తుమ్మలను కలిసిన ఎఎంసి చైర్మన్

సత్తుపల్లి మార్చి 20 ప్రభాతవార్త :



సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ బిల్డింగు శిథిలావస్థలో చేరుకుందని దీని స్థానంలో కొత్త బిల్డింగు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందం సూచనలు మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును హైదరాబాదులోని సచివాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. ప్రస్తుతం పట్టణ ఊరు చివరన నున్న ఈ మార్కెట్ కమిటీ బిల్డింగు పురాతనమైనది కావడంతో శిథిలావస్థకు చేరి వర్షం వస్తే కురుస్తూ పక్క నున్న సింగరేణి బాంబు బ్లాస్టింగ్ వల్ల స్లాబులు గోడలో బీటలు వారి ఏ సమయంలో బిల్డింగు కులాతుందోనని విధులు నిర్వహించే సిబ్బంది సైతం భయం గుప్పట్లో పెట్టుకొని కాలం వెలదీస్తున్నారని చైర్మన్ ఆనంద్ బాబు మంత్రికి వివరించారు. అలాగే మార్కెట్ కమిటీ పరిధిలోని తనిఖీ కేంద్రాలను సైతం పక్క బిల్డింగ్ లు ఏర్పాటు చేయాలని అలాగే ఏంసూరు మండలం కల్లూరు గూడెం గోదాములకు రహదారి సౌకర్యాలు సక్రమంగా లేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని గోదాములకు సిసి రోడ్లు మంజూరు చేయాలని చైర్మన్ మంత్రి తుమ్మల నాగేశ్వరావును కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు త్వరలోనే అనుమతులు మంజూరు చేస్తానని చైర్మన్ ఆనంద్ బాబుకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# పది విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ ఇచ్చిన ఆశ సంస్థ

సత్తుపల్లి మార్చి 20 ప్రభాతవార్త:

సత్తుపల్లి శాసనసభ్యులు డా.మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.దయానంద్ విజయ్ కుమార్ లా ఆదేశానుసారం సత్తుపల్లి మండలం లోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల లోని 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు నేటి నుండి జరగబోయే పరీక్షలకు అవసరమై మెటీరియల్ ని "ఆశా స్వచ్ఛంధ సేవా సంస్థ" ద్వారా గురువారం అందించడం జరిగినది. అలాగే విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంపొందించుటకు సత్తుపల్లి మండల ప్రభుత్వ పాఠశాలలలో చదివి 202425 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాలలో ప్రథమ మరియు ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.10,116/ల నగదు బహుమతిని అందజేయనున్నామని సంస్థ నిర్వాహకులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు దూదిపాళ్ల రాంబాబు టోపీ శీను ఆశా సంస్థ బాధ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## 'మత్స్య రంగంపై క్షేత్రస్థాయి సందర్శన'



కూసుమంచి, మార్చి 20 (ప్రభాతవార్త) : మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి సహకారంతో, భారతీయ వ్యవసాయ, పరిశోధన మండలి, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, ములుగు జిల్లా తెలంగాణ (షెడ్యూల్ ట్రైబ్) మత్స్య కారులకు జరుగుతున్న 'మత్స్య రంగంపై క్షేత్రస్థాయి సందర్శన' అను అంశంపై 3 రోజుల క్షేత్రస్థాయి శిక్షణా కార్యక్రమం (రెండవ బ్యాచ్) మొదటి రోజు గురువారం విజయవంతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నుంచి 10 మంది మత్స్య కారులు హాజరైనారు. డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ మాట్లాడుతూ..'మత్స్య రంగంపై క్షేత్రస్థాయి సందర్శన' అను అంశంపై జరుగుతున్న ఈ క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని మన ములుగు జిల్లా మత్స్యకారులందరూ సద్వినియోగ పరుచుకుని మరింత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ రోజు కార్యక్రమంలో మత్స్యకారులు నగేష్ ఆక్వా ఫార్మ్స్ జుజ్జులరావుపేటలో వెనామీ రొయ్యల పట్టుబడి, పెంపకం గురించి, తెల్ల చేపల పెంపకం, పౌల్ట్రీ కం ఫిష్ కల్చర్ గూర్చి, రాజా ఫిషరీస్ అండ్ ఆర్చిడ్స్, నాచేపల్లి లో తెల్ల చేపలు, రూప్ చందా చేపల పెంపకం గురించి వెంకటేశ్వర ఫిష్ ఫార్మ్స్ లో తెల్ల చేపలలో వచ్చే వివిధ రోగాల గురించి క్షేత్రస్థాయిలో మత్స్యకారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మత్స్య పరిశోధన స్థానం పాలేరు ఖమ్మం జిల్లాలో మత్స్య రైతులు పాలేరు మత్స్య పరిశోధన స్థానంలో ఉన్న బయో ఫ్లాక్ టెక్నాలజీ, కోళ్లు, చేపల పెంపకం, తెల్ల చేప పిల్లల తయారీ కేంద్రం గూర్చి, రంగు చేపల గురించి ఆక్వాపోనిక్స్ సిస్టం గురించి మత్స్య పరిశోధన స్థానం పాలేరు శాస్త్రవేత్తలు రైతులకు సంక్షి ప్తంగా వివరించారు.

## జర్నలిస్టుల సంక్షేమమే 'టీడబ్ల్యూజేఎఫ్' లక్ష్యం..



కూసుమంచి, మార్చి 20 (ప్రభాతవార్త) : జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా టీడబ్ల్యూజేఎఫ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) పనిచేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఇక్కడ జరిగిన సంఘం సభ్యత నమోదు సీనియర్ జర్నలిస్ట్‌లు పెండ్ర అంజయ్య, ఉల్లోజు కర్ణబాబు ఆధ్వర్యంలో జరిగింది. రాష్ట్రంలో, జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ విజయాలు సాధిస్తున్న సంఘం టీడబ్ల్యూజేఎఫ్ సంఘం మాత్రమేనని అన్నారు. జర్నలిస్టుల హెల్త్ విషయంలో కార్పొరేట్ వైద్యంతో పాటు, ప్రభుత్వ హాస్పిటల్‌లో కూడా మెరుగైన వైద్యం చేయించడం కోసం సంఘం పోరాటం చేయడంతో, వారి పోరాట ఫలితంగా ప్రభుత్వం సిఫారసులు చేయడం జరిగిందన్నారు. మండలంలో నూతనంగా సభ్యత్వం తీసుకున్న వారికి టీడబ్ల్యూజేఎఫ్ ఎల్లప్పుడూ అండదండలుగా ఉంటుందని వారితోపాటు ఖదీర్ హామీ ఇచ్చారు. పట్టణ స్థాయి జర్నలిస్టులతో పాటు గ్రామీణ స్థాయి జర్నలిస్టుల కోసం పోరాటం చేస్తున్నామని సాగర్ తెలిపారు. మండలంలో వివిధ పత్రికల్లో పని చేస్తున్న 18 మంది జర్నలిస్టులకు సంఘం నూతన సభ్యత్వాలను అందజేసింది. ఈ సమావేశంలో జిల్లా నాయకులు వేగినాటి మాధవరావు, జానీ, సుభానీ, ౩ ఎస్. గోవిందరెడ్డి, పందిరి వెంకట్ రెడ్డి, గరిణి నాగేశ్వరరావు, ఎండీ. రంజాన్ అలీ, వడ్డెబోయిన వెంకయ్య, కొండా శ్రీనివాస్, భూక్యా రాజేష్, మెదవరపు రామబ్రహ్మం, కొలికపొంగు సతీష్, వి. జనార్ధన్, వెంకట్, కొమ్ము వెంకటేష్, పోశం నాగార్జున, రాయబారపు రమేష్, ఎస్. కె. జాఫర్, పాల్గొన్నారు.

## విద్యార్థినులకు కళ్ళజోళ్ళను పంపిణీ చేసిన దయాకర్‌రెడ్డి



నేలకొండపల్లి, మార్చి 20 ప్రభాతవార్త: నేలకొండపల్లి లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల నందు కంటి చూపు తక్కువగా ఉన్న విద్యార్థినులకు గురువారం రాష్ట్రరెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయకర్‌రెడ్డి కళ్ళజోళ్ళను పంపిణీ చేసారు. అలాగే, ఇటీవల నేలకొండపల్లిలో ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయిన బాధితురాలుకు ఆయన ఆర్థిక సహాయంను, వస్త్రాలను అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, చెరువు స్వర్ణ, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, మామిడి వెంకన్న, జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజనీ, కడియాల శ్రీనివాసరావు, గుండా బ్రహ్మం, కడియాల నరేష్, ఆరెకట్ల గురవయ్య, గుడిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి

నేలకొండపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని బిజేపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి నందు బిజేపి సీనియర్ నాయకుడు భవనాసి దుర్గారావు ఇంటి వద్ద మండల బిజేపి పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిధి నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర బిజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకుపోయి ప్రచారం చేయాలని ఆయన చెప్పారు. రాభోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజేపి పార్టీ అత్యధిక స్థానాలను గెలిపించుకుకోవాలని ఆయన చెప్పారు. మండల కేంద్రంలో ఒకేటే జాతి, ఒక ఎలక్షన్ పై సెమినార్‌లు నిర్వహించాలని ఆయన చెప్పారు. అర్హులైన లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా బిజేపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావును శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. బిజేపి జిల్లా కమిటీలో మండల నాయకులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని బిజేపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావుకు మండల బిజేపి నాయకులు అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, జిల్లా, మండల బిజేపి నాయకులు కూసంపూడి రవీందర్, అనంత ఉపేందర్‌గౌడ్, మన్నె కృష్ణారావు, కందరబోయిన వెంకటరమణ, అల్లా భూలక్ష్మీ, సూరేపల్లి జ్ఞానరత్నం, గెల్లా చక్రపాణి, తోగాటి నాగాచారీ, కందరబోయిన గోపి, దుద్దుకూరి కార్తీక్, సుదర్శన్‌మిశ్రా, బెనర్జీ, నాని, రాఘవ, రవీందర్, యుగంధర్, ఇస్రావత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

కూసుమంచి, మార్చి20 (ప్రభాతవార్త) : అనారోగ్య సమస్యలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుని ఓ వ్యక్తి మరణించిన ఘటన గంగబండతండా గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు గ్రామానికి చెందిన బాణోత్ ఉపేందర్ (25) అనారోగ్యంతో బాధపడుతుంటాడని, ఈ క్రమంలో మార్చి 14వతేదీన రాత్రి 9గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన వ్యక్తి నిర్వహించే కిరాణం దుకాణంలో ర్యాట్ కిల్ మందు కొనుక్కొని వచ్చి తాగాడని, గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించి హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందిస్తుండగా గురువారం ఉదయం ఉపేందర్ మరణించడంతో తండ్రి కోట్యా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

## ఉపాధి హామీ నిధులతో గ్రామాలు అభివృద్ధి

మేళ్లచెరువు మార్చి 20 ప్రభాతవార్త: మండలంలోని వేపలమాదారం గ్రామంలో గురువారం ఉపాధి హామీ పనులను, నర్సరీలను, హరితహారం మొక్కలను, పల్లె ప్రకృతి వనములను, మంచినీటి పథకములను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులను స క్రమంగా సద్వినియోగం చేయాలని, ఉపాధి నిధులతో గ్రామాలు, వ్యవసాయ భూములు, నిరుపేద కూలీల కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## చిన్నారిని ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి

నేలకొండపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:



మండ్రాజుపల్లికొత్తూరు గ్రామంకు చెందిన నేలకొండ పల్లి మండల కాంగ్రేస్ నాయకుడు నెల్లూరి భద్రయ్య మనవడు విరాజ్‌నందన్ అన్నప్రా సాన వేడుకలకు గురువారం హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటి పారుదల సంస్థ ఛైర్మన్ మువ్వా విజయబాబు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, చెరువు స్వర్ణ, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, మామిడి వెంకన్న, జెర్రిపోతుల సత్యనారాయణ, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజనీ, కడియాల శ్రీనివాసరావు, గుండా బ్రహ్మం, కడియాల నరేష్, ఆరెకట్ల గురవయ్య, గుడిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్య సాధన కోసం చదవాలి

నేలకొండపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:



విద్యార్థులు లక్ష్య సాధన కోసం చదవాలని రిటైర్డ్ రసాయనశాస్త్ర అధ్యాపకుడు సాధు రాధాకృష్ణమూర్తి వెల్లడించారు. నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు టాస్క్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన టాలీ కోర్సు ముగింపు సమావేశం గురువారం ముగిసింది. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరన్ ఆలేటి పరంజ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిధి సాధు రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టమైన రంగాన్ని ఎంచుకునిఆయా రంగాలలో నైపుణ్యంను పెంపొందించుకోవాలని ఆయన చెప్పారు. ట్రైనర్ రామకృష్ణ మాట్లాడుతూ ఈ మూడు రోజుపాటు టాలీ కోర్సు నందు విద్యార్థులకు విలువైన సమాచారంతో పాటు సాఫ్ట్ స్కిల్స్‌ను అందించామని ఆయన చెప్పారు. అదే విధంగా ఎస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాల ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రవికుమార్ మాట్లాడుతూ ఇలాంటి కోర్సుల వలన విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. మూడు రోజుల పాటు ఈ కోర్సులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రిటైర్డ్ రసాయనశాస్త్ర అధ్యాపకుడు సాధు రాధాకృష్ణమూర్తి బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ డాక్టర్ బివి రెడ్డి, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రమేష్, అకాడమి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.నారాయణస్వామి, పాల్గొన్నారు.

## నేటి నుంచి టెన్త్ వార్షిక పరీక్షలు..

కూసుమంచి, మార్చి 20 (ప్రభాతవార్త) : నేటి నుంచి పదవతరగతి వార్షిక పరీక్షలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి రాయల వీరస్వామి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో పరీక్షల నిర్వహణకు కేటాయించిన చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం మండలవ్యాప్తంగా మూడు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో కూసుమంచిలో సెంటర్ ఏ, సెంటర్ బీ, నాయకన్ గూడెంలో సెంటర్ సీ గా విభజించినట్లు తెలిపారు. సెంటర్ 'ఏ' చీఫ్ సూపరింటెండెంట్ గా ఆర్ వెంకట్ రెడ్డి, సెంటర్ 'బీ' లో ఎం రవీందర్ రెడ్డి, నాయకన్ గూడెం సెంటర్లో టీ రాధాకృష్ణలు వ్యవహరిస్తారని తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 425మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. వీరందరిపై మండల విద్యాశాఖాధికారి పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం నియోజకవర్గానికి చెందిన వారు ఆరోగ్యం బాగోలేక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొంది వాటికి సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా వారికి చెక్కులు రావడం జరిగింది. అట్టి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా సంబంధిత వారికి అందజేసారు... చర్ల మండలం ఆర్.కొత్తగూడెం గ్రామానికి చెందిన లంక నాగేశ్వరరావుకు మంజూరైన రూ.60వేల చెక్కును వారి కుటుంబ సభ్యులక అందజేశారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ అంకెల గారడి బడ్జెట్

చర్ల, ప్రభాతవార్త :



చర్ల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ ఈ బడ్జెట్ పేద ప్రజల వ్యతిరేక బడ్జెట్ అని, ఈ బడ్జెట్ అంతా ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్ అని, రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసేటట్లు ఉందని,రాష్ట్రంలో రైతులు నష్టలో ఉంటే వ్యవసాయానికి అతి తక్కువ కేటాయించారని, 6 గ్యారంటీలతోపాటు ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలకు వెన్నుపోటు పొడిచారని, ఇది పూర్తిగా అంకెల గారడీగా తలపిస్తుందని, దివ్యాంగులకు, వృద్ధులకు ఇచ్చిన హామీలపైన బడ్జెట్లో ప్రస్తావించకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. పేదల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని, తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పేక మేడల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కుప్ప కూల్చిందని ఆరోపించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కో.కన్వీనర్ అయినవోలు పవన్, బీసీ సెల్ మండల అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పంజా రాజు, కాకి అనిల్, తడికల బుల్లేబ్బాయి, సృజన్,వేములవాడ క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## చంచలగూడ జైలులో భద్రాచలంకు చెందిన ఖైదీ మృతి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలంలోని అశోక్‌నగర్ కాలనీకు చెందిన ధనసరి మల్లేష్ అలియాస్ పొడియం మల్లేష్ అనే వ్యక్తికి గంజాయి కేసులో జైలు శిక్ష పడి ఖమ్మం జిల్లా నుంచి హైద్రాబాద్‌లోని చంచలగూడ కారాగారం నందు శిక్ష అనుభవిస్తున్నాడు. మల్లేష్ ఆరోగ్య పరిస్థితి బాగోలేక జనవరి 22,2025న హైద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మార్చి 19వ తేదీన మరణించాడు. మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించడానికి సమాచారం అందించినా ఫలితం లేదని, కావున మలేష్‌కు సంబంధించిన బంధువులు, తెలిసిన వారు ఉంటే సంప్రదించాలని కేంద్ర కారాగారం చంచలగూడ పర్యవేక్షకుడు కోరారు. వివరాలకు జైలర్ 7095888604,డబీర్పూర ఇన్స్‌పెక్టర్ 8712660360,డబీర్పూర సబ్ ఇన్స్‌పెక్టర్ 8712660354లను సంప్రదించాలని తెలియజేశారు. ఒక వేళ ఎవరూ సంప్రదించని యెడల మృతదేహాన్ని మున్సిపాలిటీ వారికి అతడి అంత్యక్రియల నిమిత్తం అప్పజెప్పడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఉరి వేసుకుని గుర్తు తెలియని వ్యక్తి మృతి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపాడు మండలం ముసలమడుగు బిడ్జి దగ్గర్లో గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందిన ఘటన గురువారం వెలుగు చూసింది. సమాచారం అందుకున్న బూర్గంపాడు ఎస్ఐ రాజేష్ సంఘటన స్థలానికి చేరుకొని చెట్టుకు ఉరి వేసుకున్న వ్యక్తిని స్థానికుల సహాయంతో ట్రాక్టర్ సహాయంతో కిందికి దించి భద్రాచలం ప్రభుత్వ హాస్పటల్ మార్చురీకి తరలించారు. మృతి చెందిన వ్యక్తి స్థానికుడా, స్థానికేతరుడా అని అక్కడున్న ముసలమడుగు గ్రామం స్థానికుల దగ్గర వివరణ తీసుకొని దర్యాప్తు చేపట్టారు.మృతుడిని ఎవరైనా గుర్తు పడితే 8712682055ను సంప్రదించి బూర్గంపాడు పోలీస్ వారికి సమాచారం ఇవ్వవలసిందిగా ఎస్ఐ రాజేష్ తెలిపారు.

## విద్యార్థినులకు ప్యాడ్స్, పెన్స్ పంపిణీ

బూర్గంపహాడ్, మార్చి 20,ప్రభాతవార్త:



బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులకు మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరెడ్డి చేతుల మీదగా ప్యాడ్స్, పెన్స్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో లో చదువుకున్న పదో తరగతి విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణత పొంది పాఠశాలలకు మంచి గౌరవం తేవాలని ఆకాంక్షించారు. జిల్లాలోనే మండలం మొదటి స్థానంలో ఉండే విధంగా ఉత్తీర్ణత పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, పొంగులేటి (పిఎస్ఆర్) యూత్ నాయకులు బాదం మణికంఠారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లంకొండ వాసు, కాటం వెంకటరామిరెడ్డి, ప్రభాకర్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్సా చైతన్య దొర మరణం తీరని లోటు -సీపీయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం రామారావుపేట గ్రామంలో సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఉత్సవ వెంకటేశ్వర్లు బుధవారం మరణించిన చైతన్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. బూర్గంపాడు మండలం మణుగూరు క్రాస్ రోడ్ రాంపురం గ్రామంలో ఇసుక లారీ అతి వేగంగా గుద్దడం వలన అక్కడక్కడ సైతాన్య మరణించారు వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం అధికారులు ఆదుకోవాలని సంబంధిత లారీ యాజమాన్యం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆర్థిక సాయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ మర్మం చంద్రయ్య, సోడి రాంబాబు సోడి రాంబాబు మాజీ సర్పంచ్ వరస వరస చిన్నారావు, మరో మాజీ సర్పంచ్ వరస శివరామకృష్ణ, వరస పెద్ద వీరస్వామి కారం వెంకటేశ్వర్లు కారం వీరస్వామి సోడి శ్రీనివాస్ రావు ఇంకా తదితరులు పాల్గొన్నారు

## చిన్నబండిరేవు గ్రామంలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం చిన్న బండరేవు గ్రామం హాస్పటల్ రూట్ లో తరచుగా కరెంటు కోతల వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాత ట్రాన్స్ఫార్మర్ వల్ల కరెంట్ ట్రిప్పు అవటంవల్ల అక్కడ గుట్ట మీద ఉన్న ఆలయాలకు తరచుగా భక్తులు పూజలకు ఇబ్బంది పడుతున్నారని,అదేవిధంగా హాస్పటల్లో రోగులు మెడిసిన్స్, ఇంజక్షన్లు ద్వారా చికిత్సకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ గ్రామ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.కావున విద్యుత్ అధికారులు స్పందించి నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చాలని హస్పిటల్ డాక్టర్ రేణుకారెడ్డి, ఆ గ్రామప్రజలు కోరుతున్నారు.

## నర్సాపురం పీహెచ్‌సీను తనిఖీ చేసిన వైద్యాధికారి చైతన్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చైతన్య గురువారం దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం పి.హెచ్.సిను తనిఖీ చేసి రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. స్టాఫ్ సమయపాలన పాటించాలని ఆదేశించారు. డెలివరీలు, గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు. జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు సర్వే కార్యక్రమం పురోగతిని అడిగి తెలుసుకున్నారు. క్షయ వ్యాధి గల వారికి జరుగుతున్న న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం గురించి ఆరా తీశారు. పి.హెచ్.సి లో అవసరమైన పరికరాలు మరియు అవసరమైన రిపేర్ల వివరాలు తీసుకుని వాటిని వెంటనే అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పది విద్యార్థులు పరీక్షలు మంచిగా రాయాలి -టీఎన్‌జీవోస్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

నేటి నుండి 10వ తరగతి పరీక్షలు జరగబోతున్న సందర్భంగా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టీఎన్జీవోస్) భద్రాచలం ప్రెసిడెంట్, సెక్రటరీ ట్రెజరర్ డెక్కా నరసింహారావు, గగ్గూరి బాలకృష్ణ, పడిగ నరసింహారావు విద్యార్థులకు గురువారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థి దశలో ప్రతి విద్యార్థికి అత్యంత కీలకమని, అందుకే ప్రతి విద్యార్థి ఎంతో మేలుకువతో పరీక్షలు వ్రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని,అదేవిధంగా వడ దెబ్బ తగలకుండా తల్లిదండ్రులు మరియు విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వం కూడా దానికి అనుకూలంగా విద్యాశాఖ వారు ఆయా పరీక్ష హాల్ నందు అన్ని రకాల వసతులు సమకూర్చరని తెలియజేశారు.

## చెల్లనిచెక్కు కేసులో వ్యక్తికి జైలుశిక్ష, జరిమానా

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

చెల్లని చెక్కు కేసులో ఒక వ్యక్తికి భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి శివనాయక్ గురువారం జైలుశిక్ష, జరిమానా విధించారు. కేసు పూర్వపరాలలోకి వెళితే .. జయంతి రామాచారి అనే బాధితుడు తన వద్ద చర్లకు చెందిన కొట్టేరు శ్రీనివాసరెడ్డి చెక్కును హామీని పెట్టి అప్పు తీసుకోగా ... గడువు ముగిసాక చెక్ నందు డబ్బులు కొరకు చెక్కు చెల్లదని బ్యాంకు సిబ్బంది చెప్పడంతో బాధితుడు లాయర్ బీ.వీ.కార్తీక్ ద్వారా కోర్టులో కేసు వేయగా .. తుది తీర్పు ప్రకారం న్యాయమూర్తి శివనాయక్ రూ.9లక్షలు నష్టపరిహారం, ఒక సంవత్సరం జైలు శిక్ష విధించారు.

## కనకదుర్గ అమ్మవారి ఆలయంలో నేడు వేలంపాటలు,హుండీ లెక్కింపు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలంలోని ఆర్టీసీ ఇస్టేటు వద్ద ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఆలయంలో హుండీ లెక్కింపు నిర్వహించనున్నారు. అలాగే 2025-28 ఆర్థిక సంవత్సరంకు గాను ఆలయంకు సంబందించి వివిధ వేలంపాటలను నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి జి.సుదర్శన్ తెలిపారు. ఆలయ ఆవరణలో కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, కొబ్బరి చిప్పలు పోగు చేసుకునేందుకు, పూలు, పూలదండలు విక్రయించుకునేందుకు, భక్తులు అమ్మవారికి అందజేసిన చీరలు పోగు చేసుకునేందుకు, భక్తులకు దీక్ష వస్త్రాలు అమ్ముకొనేందుకు , నిమ్మకాయలు అమ్ముకొనేందుకు వేలంపాటలు నిర్వహించనున్నారు. ఈ వేలంపాటల్లో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన వారు ఆలయ అధికారులను సంప్రదించాలని కోరారు.